

జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159

KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 05 సంచిక : 212 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం - 03 - జనవరి- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar. Warangal. Khammam. Nalgonda. Nizamaba


## టీమిండియాలో సంచలన మార్పులు..



2

పుట్టెడు కష్టాల్లో ఉన్న భారత్ ఇప్పటిదాకా ఒక లెక్క..

ఇక నుంచి ఇంకో లెక్క అన్నట్లు ఆడాల్సిన టైమ్ వచ్చేసింది.

అమరావతి: పుట్టెడు కష్టాల్లో ఉన్న భారత్ ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇక నుంచి ఇంకో లెక్క అన్నట్లు ఆడాల్సిన టైమ్ వచ్చేసింది. ఇక మీదట కూడా పాత ఆటే ఆడితే పుట్టి మునగక తప్పేలా లేదు.

## పోలీస్ కానిస్టేబుల్ ఈవెంట్స్‌లో అపశృతి..



2

కృష్ణా జిల్లా: పోలీస్ ఉద్యోగమంటే యువకుల్లో ఎంతో క్రేజ్ ఉంటుంది. ఒక్కసారైనా ఒంటిపై ఖాకీ చొక్కా వేయాలని ఎంతో మంది యువత ఆరాట పడుతుంటారు. ప్రజలకు సేవ చేయాలని, నేరస్థులను జైళ్లలోకి పంపాలని ఎన్నో కళలు కంటుంటారు. అందుకే పోలీసు ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ వచ్చిందంటే చాలు తెగ సంబర పడిపోతుంటారు. ఎలాగైనా ఉద్యోగం సాధించాలని రాత్రిబంవళ్లు కష్టపడి చదువుతారు. అత్యంత కష్టమైన దేహదారుఢ్య పరీక్షలను ఛేదించేందుకు ఎంతో శ్రమిస్తారు. అయితే కొన్నిసార్లు విధి వక్రీకరిస్తుంది. ఈవెంట్స్ కోసం ఎంతో శ్రమించినప్పటికీ విజయం సాధిస్తామా,

## రైతుల ఖాతాల్లో నగదు జమ..



2

రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్

పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు.

రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం

హైదరాబాద్, జనవరి 02: రైతు భరోసా పంపిణీపై కీలక అప్‌డేట్ వచ్చింది. ఈ పథకం అమలు విధి విధానాల కోసం ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ..

## అనంతపురంలో భారీ అగ్ని ప్రమాదం..

ప్రమాదంలో 4 బస్సులు దగ్ధమయ్యాయి.



- బస్సులపై కేవీ 11 వైర్ తెగి నిప్పురవ్వలు పడడంతో మంటలు ఎగిసిపడ్డాయి.
- గాయపడ్డ వారిని నాయుడుపేట, నెల్లూరు ఆస్పత్రులకు తరలించారు.

అనంతపురం:జనవరి 02 నగరంలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో బస్సులు దగ్ధమయ్యాయి. అనంతపురం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జేసీ దివాకర్ రెడ్డి కి చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు దగ్ధమయ్యాయి. బస్సులపై కేవీ 11 వైర్ తెగి నిప్పురవ్వలు పడడంతో మంటలు ఎగిసిపడ్డాయి. మిగతా..2లో

# రెవెన్యూ అధికారులకు సీఎం చంద్రబాబు క్లాస్..

- రెవెన్యూ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్లాస్
- ఇళ్ల స్థలాలు వెంటనే ఎందుకు పరష్కరించలేదని నిలదీశారు.
- భూమి సరిహద్దు సమస్యలపై 18 వేలకు పైగా అర్జీలు
- జగన్ చేసిన నష్టాలను వినూత్న విధానాలతో చంద్రబాబు భర్తీ చేస్తున్నారని ఉద్ఘాటించారు.

### మీకు ఓపిక ఉంది...ప్రజలకు ఓపిక ఉండాలి కదా?



వివరాలు 2లో..

అమరావతి జనవరి 02: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఇవాళ(గురువారం) ఉదయం 11 గంటలకు మంత్రివర్గం సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించి నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ సమావేశంలో రెవెన్యూ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్లాస్ తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రభుత్వానికి ఫీడ్ బ్యాక్ అందడంతో అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఎప్పుడు పరిష్కారం అవుతాయి, ఎందుకు కావడం లేదని సీఎం చంద్రబాబు అధికారులను ప్రశ్నించారు.

## కేటీఆర్ తప్పు చేశారు... ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి షాకింగ్ కామెంట్స్



2

- బాధ్యతగా లేని ప్రతిపక్షం రాష్ట్రంలో ఉండటం ప్రభుత్వం, ప్రజలకు మంచిది కాదని చెప్పారు.
- సీఎం రేవంత్ సాహసోపేత నిర్ణయాలు తీసుకొని అందరికీ తెలిశారని
- ఫార్ములా ఈ కార్ రేసు కేసుపై మాజీ మంత్రి కేటీఆర్ ఇప్పటికే పలురకాల స్టేట్‌మెంట్స్

# ఆమరణ నిరాహార దీక్షకు ప్రశాంత్ కిషోర్

## బిహార్ సివిల్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ రద్దు చేయ్యాలని డిమాండ్

పాట్నా, 02 జనవరి 2025, : ఎన్నికల వ్యూహకర్త, జన సూరజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బిహార్ సివిల్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ రద్దు చేయ్యాలని డిమాండ్ చేస్తూ ఆయన గురువారం ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. బిహార్ ప్రభుత్వం ఇటీవల ఇంటిగ్రేటెడ్ కంబైన్డ్ కాంపిటేటివ్( ప్రిలిమినరీ) ఎగ్జామినేషన్ 2024ను బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించింది. అయితే ఈ పరీక్ష పేపర్ లీక్ అయిందంటూ నిరుద్యోగులు గత కొద్ది రోజులుగా ఆందోళన చేపట్టారు. వీరి ఆందోళనను ప్రభుత్వం ఉక్కు పాదంతో అణిచివేసేందుకు ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా ఆదివారం నిరుద్యోగులు చేపట్టిన ఆందోళనకారులపై జల ఫిరంగులను ప్రయోగించడంతోపాటు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. నిరుద్యోగులపై పోలీసులు ఈ విధంగా వ్యవహరించడంతో ప్రభుత్వంపై ప్రశాంత్ కిషోర్ మండిపడ్డారు. ప్రభుత్వ తీరును ఈ సందర్భంగా ఆయన ఖండించారు. నిరుద్యోగులకు మద్దతుగా జనవరి 2 వ తేదీ నుంచి తాను ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని ఆదివారం అంటే.. డిసెంబర్ 29వ తేదీన ప్రశాంత్ కిషోర్ ప్రకటించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో విద్యార్థులను నిరసన చేసేందుకు ప్రేరేపించారనే ఆరోపణల నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్‌తోపాటు పలువురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.



## మంత్రుల కుంభకోణాలు.. ఏలేటి మహేశ్వర్ రెడ్డి షాకింగ్ కామెంట్స్



కాంగ్రెస్ ప్రభుత్వంలో కొన్ని వేల కోట్ల కుంభకోణాలు జరిగాయని..

రేవంత్ రెడ్డీ సినిమా డైలాగ్‌లకు మాత్రమే పరిమితమయ్యారని ఆరోపించారు.

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వంలో కొన్ని వేల కోట్ల కుంభకోణాలు జరిగాయని.. వాటిని త్వరలో బయట పెడతామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఇందులో మంత్రులు ఎవరెవరు ఇన్వాల్ మిగతా..2లో

## టీడీపీ వర్సెస్ వైసీపీగా మండల సర్వసభ్య సమావేశం..

మాటల యుద్ధానికి దిగిన ఇరువర్గాలు..



- జనవరి 2న ఉదయం 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం
- ఎన్నికల్లో వైసీపీ సభ్యులు అక్రమంగా గెలిచారని టీడీపీ సభ్యులు, పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నారు.
- టీడీపీ నేతలను రెచ్చగొటేలా వ్యాఖ్యలు చేయడంతో మళ్లీ పరిస్థితి మ్నొదటికి

అన్నమయ్య జిల్లా:జనవరి 02 మ్నొలకలచెరువు లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మిగతా..2లో

## ఏపీ కేబినెట్ మీటింగ్... కీలక అంశాలకు ఆమోద ముద్ర

- ఏపీ రాజధాని అమరావతిలో రూ.2733 కోట్ల పనులకు కేబినెట్ ఆమోదం
- రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోద
- పిఠాపురం ఏరియా డెవలెప్మెంట్ అథారిటీలో 19 నూతన పోస్టులకు అనుమతి మంజూరు
- నదింపాలెం గ్రామంలో ఆరున్నర ఎకరాలు స్థలాన్ని 100 బెడ్ల ఈఎస్ఐసీ ఆసుపత్రి నిర్మాణానికి ఇస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్




అమరావతి, జనవరి 2: ఏపీ కేబినెట్ సమావేశం ముగిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 14 కీలక అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యంగా 14 ఎంజెడా అంశాలపై ఏపీ కేబినెట్ సమావేశమవగా.. సుదీర్ఘంగా చర్చల అనంతరం వీటికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ రాజధాని అమరావతిలో రూ.2733 కోట్ల పనులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అమరావతిలో రెండు ఇంజనీరింగ్ కాలేజీల పనులకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలాగే భవనాలు, లేఔట్‌ల అనుమతులను మున్సిపాలిటీలకు అప్పగిస్తూ చేసిన సవరణ ప్రతిపాదనకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. తిరుపతిలో ఈఎస్ఐ ఆస్పత్రిని 50 పడకల నుంచి 100 పడకలకు పెంపు ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పింది. మిగతా..2లో

## రైతు భరోసాకు దరఖాస్తులు ఇవ్వాలా?: ప్రభుత్వంపై కవిత ఆగ్రహం



- షరతులు, నిబంధనల పేరుతో అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నమని మండిపాటు
- ఎలాంటి నిబంధనలు లేకుండా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్
- కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని చూసుకున్నారన్న కవిత

హైదరాబాద్ :జనవరి 02 రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రైతు భరోసాకు నిబంధనలు పెట్టవద్దని ఆమె డిమాండ్ చేశారు. గురువారం తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మిగతా..2లో

## సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం

ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని అభిప్రాయపడిన కమిటీ

రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయం



వివరాలు 2లో..

హైదరాబాద్: జనవరి 02 రైతు భరోసా కోసం తెలంగాణ ప్రభుత్వం త్వరలో దరఖాస్తులను స్వీకరించనుంది. రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై చర్చించేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఈరోజు సమావేశమైంది. ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చైర్మన్‌గా, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు సభ్యులుగా ఉప సంఘం ఏర్పాటైంది. ఈ కేబినెట్ సబ్ కమిటీ పలుమార్లు భేటీ అయింది. కాగా, అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించనున్నారు. జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముంది. సంక్రాంతి పండుగ తర్వాత ప్రభుత్వం రైతు భరోసాను ఇవ్వనుంది. ఎల్లుండి జరిగే కేబినెట్ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నారు.

# రైతుల ఖాతాల్లో నగదు జమ..

మొదటి పేజి తరువాయి

గురువారం నాడు కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో రైతు భరోసాకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు మంత్రివర్గ సభ్యులు. రైతు భరోసా ఎవరికి ఇవ్వాలి.. ఎంతమేర భూమికి ఇవ్వాలి.. ఈ పథకానికి సంబంధించిన నిధులు రైతుల ఖాతాల్లో ఎప్పటి నుంచి జమ చేయాలి.. అనే అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది.

**మళ్లీ అప్లికేషన్స్..**

క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పంట పండించే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని చర్చించారు. అలాగే.. రైతు భరోసా కోసం రైతుల నుంచి అప్లికేషన్స్ తీసుకోవాలని నిర్ణయించారు. జనవరి 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు దరఖాస్తులు తీసుకోవాలని నిర్ణయించారు. అయితే, ఈ తేదీలను ఇంకా ఖరారు చేయలేదు. ఇక జనవరి 14వ తేదీన సంక్రాంతి పర్వదినం సందర్భంగా.. రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం నిధులు జమ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# అనంతపురంలో భారీ అగ్ని ప్రమాదం..

మొదటి పేజి తరువాయి

దట్టమైన పొగలు చుట్టుప్రక్కల వ్యాపించాయి. దీంతో భయాందోళనలకు గురైన స్థానికులు పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ప్రమాదంలో 4 బస్సులు దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదం గురువారం తెల్లవారుజామున జరిగింది. బస్సుల వద్ద ఎవరూ లేకపోవడంతో తప్పిన పెను ప్రమాదం తప్పింది. ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. కాగా తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం పెన్నేపల్లి వద్ద ఎంఎస్ అగర్వాల్ స్టీల్ ఫ్యాక్టరీలో బుధవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం జరిగింది. పరిశ్రమలోని ఫర్నేస్ బాయిలర్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. పెద్ద శబ్ధంతో బాయిలర్ పేలిపోయింది. ఆ సమయంలో అక్కడ పనిచేస్తున్న ఏడుగురు కార్మికులకు తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ వారిని నాయుడుపేట, నెల్లూరు ఆస్పత్రులకు తరలించారు. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, స్టీల్‌ప్లాంట్‌లో రాత్రి షిఫ్టులో 50 నుంచి 70 మంది కార్మికులు పనిచేస్తున్నట్లు సమాచారం. వీరంతా బీహార్‌వాసులేనని స్థానికులు చెబుతున్నారు. యాజమాన్యం వివరాలు చెప్పకుండా గోప్యత పాటిస్తుండటంతో అంతా అయోమయం నెలకొంది.

# టీడీపీ వర్సెస్ వైసీపీగా మండల సర్వసభ్య సమావేశం..

మొదటి పేజి తరువాయి

మ్నెలకలచెరువు మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. సమావేశం నేపథ్యంలో టీడీపీ వర్సెస్ వైసీపీ గా మాటల యుద్ధం చోటు చేసుకుంది. జనవరి 2న ఉదయం 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హరినారాయణ ప్రకటించారు. ఈ మేరకు వైసీపీ, టీడీపీ సభ్యులు, పార్టీ శ్రేణులు ఇవాళ ఉదయం ఎంపీడీవో కార్యాలయం వద్దకు పెద్దఎత్తున చేరుకున్నారు. ఈ సందర్భంగా ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ సభ్యులు అక్రమంగా గెలిచారని టీడీపీ సభ్యులు, పార్టీ శ్రేణులు ఆరోపిస్తున్నారు. అలా గెలిచిన వైసీపీ సభ్యులు సమావేశాలు ఎలా నిర్వహిస్తారంటూ వారు ప్రశ్నిస్తున్నారు. సమావేశంలో తమపై పెత్తనం చేయాలని వైసీపీ సభ్యులు చూస్తున్నారని టీడీపీ సభ్యులు మండిపడుతున్నారు. అక్రమ పద్ధతుల్లో గెలిచి సమావేశాలు ఎలా నిర్వహిస్తారంటూ టీడీపీ శ్రేణులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మ్నెలకలచెరువు మండల సర్వసభ్య సమావేశాలు ఆరు నెలలుగా జరగడం లేదు. దీంతో స్థానికంగా టీడీపీ వర్సెస్ వైసీపీగా మారింది. అయితే సమావేశాలు నిర్వహించాలంటూ వైసీపీ నేతలు హైకోర్టును ఆశ్రయించగా వారికి అనుకూలంగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో గురువారం సర్వసభ్య సమావేశాన్ని మండల అధికారులు ఏర్పాటు చేశారు. అయితే అక్కడికి వచ్చిన వైసీపీ సభ్యులు, పార్టీ శ్రేణులు.. టీడీపీ నేతలను రెచ్చగొటేలా వ్యాఖ్యలు చేయడంతో మళ్లీ పరిస్థితి మ్నెదటికి వచ్చింది. ఇరువర్గాలకు చెందిన కార్యకర్తలూ పెద్దఎత్తున చేరుకోవడంతో పరిస్థితి చేయి దాటే స్థితికి చేరుకుంది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇరువర్గాలనూ నిలువరించే ప్రయత్నం చేశారు. భారీకేడ్లను ఏర్పాటు చేసి వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయితే ఇరువర్గాలకు చెందిన కార్యకర్తలు భారీగా ఉండడంతో పోలీసులకు వారిని కంట్రోల్ చేయడం సవాల్‌గా మారింది. మరోవైపు సమయం ముగిసిపోవడంతో సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

## రైతు భరోసాకు దరఖాస్తులు ఇవ్వాలా?

# ప్రభుత్వంపై కవిత ఆగ్రహం

**షరతులు, నిబంధనల పేరుతో అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నమని మండిపాటు**

**ఎలాంటి నిబంధనలు లేకుండా రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్**

**కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని చూసుకున్నారన్న కవిత**

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ :జనవరి 02 రైతు భరోసా పథకానికి కూడా దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రైతు భరోసాకు నిబంధనలు పెట్టవద్దని ఆమె డిమాండ్ చేశారు. గురువారం తన నివాసంలో జరిగిన బోధన్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... రైతు భరోసా పథకానికి షరతులు, నిబంధనలు విధిస్తూ అన్నదాతకు సున్నం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతు భరోసా కోసం రైతులకు షరతులు విధించడమేమిటని ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ప్రభుత్వాన్ని అడుక్కోవాలా? అని ప్రశ్నించారు. ఎలాంటి నిబంధనలు లేకుండా బేషరతుగా రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రజాపాలన దరఖాస్తుల పేరిట ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించిందని గుర్తు చేశారు. ఇంకా ఎన్ని దరఖాస్తులు తీసుకుంటారని నిలదీసింది. రైతులను వ్యవసాయం చేసుకోనిస్తారా? లేక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పుతారా? అని మండిపడ్డారు. కేసీఆర్ రైతాంగాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకున్నారని, కానీ ఈ కాంగ్రెస్ నాయకులు రైతాంగాన్ని కుదేలు చేస్తున్నారన్నారు. షరతులు, నిబంధనలు పెట్టి పెట్టుబడి సాయంగా ఇచ్చే రైతు భరోసాను ఎగవేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని గాలికి వదిలేసిందన్నారు.

## కేటీఆర్ తప్పు చేశారు...

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి షాకింగ్ కామెంట్స్

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్: పాన్ ఇండియా స్టార్ పుష్ప(అల్లు అర్జున్) అరెస్ట్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాన్ ఇండియా నాయకుడు అయ్యారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కొందరు ముఖ్యమంత్రులు అవినీతి చేసి అందరికీ తెలిస్తే... సీఎం రేవంత్ సాహసోపేత నిర్ణయాలు తీసుకొని అందరికీ తెలిశారని అన్నారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఫార్ములా ఈ కార్ రేసు కేసుపై మాజీ మంత్రి కేటీఆర్ ఇప్పటికే పలురకాల స్టేట్‌మెంట్స్ ఇచ్చారన్నారు. ఈ కేసులో కేటీఆర్ నిర్దోషి కావాలని కోరుకుంటున్నామని... కానీ ఆయన తప్పు చేశారని తేలిందన్నారు. నోటిమాటగా చెప్పిన విషయాలను అధికారులు సీరియస్‌గా తీసుకోవద్దని చెప్పారు. ట్రిబుల్ ఆర్ ప్రాజెక్టుపై కేటీఆర్ పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గూరించి వివరించామన్నారు. అప్పుల రాష్ట్రంలో ట్రిబుల్ ఆర్ లాంటి ప్రాజెక్టు గుదిబండగా కాకుండా ఉండేందుకు కొన్ని సలహాలు ఇచ్చారని చెప్పారు. దోచుకునే ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదని తెలిపారు. దోచుకునే అలవాటు, దాచుకునే అలవాటు, చేసిన తప్పుల నుంచి తప్పించుకునే అలవాటు తమకు లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ప్రతి ప్రాజెక్టు అంచనా పెంచారన్నారు. బాధ్యతగా లేని ప్రతిపక్షం రాష్ట్రంలో ఉండటం ప్రభుత్వం, ప్రజలకు మంచిది కాదని చెప్పారు. ప్రతిపక్షాలు పాలకులకు సరైన దారి చూపించాలన్నారు. పొద్దున లేస్తే కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ నేతలు బురదజల్లాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి ప్రధాన ప్రతిపక్ష నేత హెూదా ఇచ్చినా సైలెంట్‌గా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. కేటీఆర్, కవిత, హరీష్‌రావు ఇప్పటికైనా మంచి ప్రతిపక్షాన్ని తయారు చేసుకోవాలని హితవు పలికారు. బీఆర్ఎస్ నేతలు రైతు భరోసాపై రైతులను గందరగోళానికి గురి చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో మల్టిపుల్ విండోస్ సిస్టం అయిందన్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని సీఎం రేవంత్ రెడ్డి కలసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించారన్నారు. ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును మొత్తం కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలని కోరామని చెప్పారు. ఈ ప్రాజెక్ట్ కోసం ముందు ల్యాండ్ సేకరించాలని కేంద్ర మంత్రి తమకు సూచించారన్నారు. ఇష్టా రీతిన ప్రాజెక్టు కాస్ట్ పెంచారు కాబట్టే రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులో రూ.12 వేల అవినీతి జరిగిందని కేటీఆర్ అంటున్నారన్నారు. కేసీఆర్ ఎలాగూ బయటకు రారని.. హరీష్ రావు, కేటీఆర్, కవిత వెళ్లి అయినా సమర్థవంతమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తే మంచిదని సూచించారు. 2025లో అయినా బీఆర్ఎస్ నేతలకు జ్ఞానోదయం కలగాలన్నారు. రైతు భరోసా విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. కేసీఆర్ అనాలోచిత నిర్ణయం వల్ల రైతు బంధులో రూ.22 వేల కోట్లు అనర్హులకు ఇచ్చారన్నారు. ఈ ఫార్ములా కేసులో కేటీఆర్ రోజుకో మాట మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఫార్ములా ఈ కార్ రేసు కేసుపై కేటీఆర్ మాటమారుస్తున్నారని ధ్వజమెత్తారు. ఒకరోజు తనకు సంబంధం లేదు అంటాడు... మరోక రోజు అధికారులకు సంబంధం లేదు అంతా తానే చేశానని అంటారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

# టీమిండియాలో సంచలన మార్పులు..

మొదటి పేజి తరువాయి



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని నిలబెట్టుకోవాలంటే టీమిండియా తమ బెస్ట్ ఇవ్వక తప్పదు. మళ్లీ గాడిన పడకపోతే కంగారూలు ట్రోఫీని చేజిక్కించుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. అసలే 2-1తో ఆధిక్యంలో ఉన్న ఆసీస్.. రేపటి నుంచి మొదలయ్యే సిడ్నీ టెస్ట్‌ను డ్రా చేసుకున్నా సిరీస్‌ను సొంతం చేసుకుంటుంది. అయితే చాన్నాళ్లుగా తమకు ట్రోఫీని దూరం చేస్తున్నందుకు రోహిత్ సేన మీద ఆ జట్టు పగతో ఉంది. దీంతో ఈ మ్యాచ్‌లో గెలుపుతో పాటు పగబట్టిన కమిన్స్ సేన బెండు తీసి బుద్ధి చెప్పడం టీమిండియా ముందున్న సవాల్ అని చెప్పొచ్చు. ఈ నేపథ్యంలో ఆఖరి టెస్ట్‌లో మెన్ ఇన్ బ్లూ ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండనుందో ఇప్పుడు చూద్దాం..

**రోహిత్ సహా వాళ్లు ఔట్!**

ఐదో టెస్ట్‌లో టీమిండియాలో సంచలన మార్పులు చోటుచేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. బ్యాటింగ్‌లో ఫ్లాప్ షో, టీమ్ వరుస ఫెయిల్యూర్స్ నేపథ్యంలో కెప్టెన్ రోహిత్ శర్మను ఈ మ్యాచ్‌లో ఆడించడం కష్టంగానే ఉంది. అతడికి రెస్ట్ ఇచ్చి యంగ్ బ్యాటర్ శుబ్‌మన్ గిల్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవాలని కోచ్ గౌతం గంభీర్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఒకవేళ గిల్ టీమ్‌లోకి వస్తే అతడు ఫస్ట్ డౌన్‌లో ఆడతాడు. ఓపెనర్లుగా సీనియర్ కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ దిగుతారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సెకండ్ డౌన్‌లో ఆడతాడు.

**పేస్‌లో ఛేంజెస్!**

రోహిత్‌తో పాటు జట్టులో మరో రెండు మార్పులు జరగడం పక్కాగా కనిపిస్తోంది. వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడుతున్న పించ్ హిట్టర్ రిషబ్ పంత్‌ను బెంచ్‌కు పరిమితం చేయాలని గంభీర్ ఆలోచిస్తున్నాడట. పంత్ ప్లేస్‌లో ధృవ్ జురెల్‌ను తీసుకోవాలని భావిస్తున్నాడట. స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ బరిలోకి దిగుతారు. పేస్ ఆల్‌రౌండర్‌గా తెలుగు తేజం నితీష్ రెడ్డి ఆడతాడు. గాయపడిన ఆకాశ్‌దీప్ స్థానంలో హర్షిత్ రాణా లేదా ప్రసిద్ధ్ కృష్ణలో ఒకర్ని ఆడించొచ్చు. మెయిన్ పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ దిగుతారు. భారీగా పరుగులు ఇస్తున్నందున సిరాజ్‌ను కాదని అతడి ప్లేస్‌లో మరో స్పీడ్‌స్టర్‌ను ఆడించినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

**భారత జట్టు (అంచనా):**

కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ/శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్/ధృవ్ జురెల్, రవీంద్ర జడేజా, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, ప్రసిద్ధ్ కృష్ణ/హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

## ఏపీ కేబినెట్ మీటింగ్...

# కీలక అంశాలకు ఆమోద ముద్ర

మొదటి పేజి తరువాయి




పిఠాపురం ఏరియా డెవలెప్మెంట్ అథారిటీలో 19 నూతన పోస్టులకు అనుమతి మంజూరు చేస్తూ మంత్రి మండలిలో ఆమోదం తెలిపారు. గుంటూరు జిల్లా, పత్తిపాడు మండలం, నదింపాలెం గ్రామంలో ఆరున్నర ఎకరాలు స్థలాన్ని 100 బెడ్ల ఈఎస్ఐసీ ఆసుపత్రి నిర్మాణానికి ఇస్తూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వీటితో పాటు ఎజెండా పూర్తయ్యాక పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. ఎస్ఐపీబీ ఆమోదించిన రూ.1,82,162 కోట్ల పెట్టుబడులకు సంబంధించి 2,63,411 మందికి ఉద్యోగాలు కల్పించే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చించారు. పలు కీలకమైన ప్రాజెక్టులపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది. ముఖ్యంగా నెల్లూరు జిల్లా రామయ్యపట్నంలో 6 వేల ఎకరాల్లో రూ. 96,862 కోట్ల పెట్టుబడితో బీపీసీఎల్ భారీ రిఫైనరీ ఏర్పాటుకు ఏపీ మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో కొత్తగా ఐదు సంస్థలు క్లీన్ ఎనర్జీలో రూ. 83 వేల కోట్ల పెట్టుబడులకు ఆమోద ముద్ర పడింది.

**పుష్ప నిర్మాతలకు హైకోర్టులో బిగ్ రిలీఫ్**

**పీఎం పర్యటనపై..**

అలాగే కేబినెట్ ముగిసిన తర్వాత మంత్రులతో సీఎం విడిగా ముచ్చటించినట్లు తెలుస్తోంది. జనవరి 8న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వైజాగ్‌కు రానున్నారు. ఈ సందర్భంగా ప్రధాని రాష్ట్ర పర్యటనపై కేబినెట్‌లో చర్చించనట్లు తెలుస్తోంది. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపనలు చేస్తారని.. ప్రధాని రాక సందర్భంగా భారీ ఏర్పాట్లు చేయాలని మంత్రులకు సీఎం చెప్పినట్లు సమాచారం. రాష్ట్రంలో పలు పరిశ్రమలకు భూ కేటాయింపులు చేస్తూ కేబినెట్‌లో ఆమోద ముద్ర పడింది.

**సూపర్ సిక్స్ పథకాలకు గ్రీన్ సిగ్నల్..**

సూపర్ సిక్స్ పథకాలకు ఏపీ కేబినెట్ పచ్చ జెండా ఊపింది. వచ్చే విద్యాసంవత్సరంలోపు తల్లికి వందనం అమలు చేయాలి అని ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేసింది. మంత్రివర్గ సమావేశం ముగిశాక తాజా రాజకీయ పరిణామాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చర్చించారు. పాఠశాలలు పునప్రారంభంలోపు తల్లికి వందనం అమలు చేయాలని సీఎం ఆదేశించారు. అలాగే పాఠశాలల పునప్రారంభంలోపు మెగా డీఎస్సీ అమలు చేయాలని స్పష్టం చేశారు. రైతులకు కేంద్రం నిధులు మంజూరు చేసిన వెంటనే రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ అమల్లోకి తీసుకురావాలన్నారు. రెవెన్యూ సదస్సులు జరుగుతున్న తీరుతెన్నులు, జలవనరులు, ఆర్థిక ఇబ్బందులపై సుదీర్ఘ చర్చ జరిగింది. రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రెవిన్యూ, ఆర్థిక, మున్సిపల్, శాఖల మంత్రులతో కమిటీ ఏర్పాటు చేస్తూ ఏబీ కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు.

**పథకాలు అమలు చేయాల్సిందే..**

గోదావరి - బనకచర్ల అనుసంధానంపై మంత్రులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. కొత్త ప్రాజెక్టుకు ఎలా నిర్మించాలి, నిధుల సమీకరణపై చర్చించారు. కుప్పం, చిత్తూరుకు అదనంగా నీరు ఇచ్చేందుకు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, యోగి వేమన నుంచి హంద్రీనీవా లింక్ ద్వారా ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని నిర్ణయించారు. గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు నదుల అనుసంధానం వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాల కింద నిధుల ఇవ్వాలని కేంద్రాన్ని కోరామని సీఎం తెలిపారు. పట్టిసీమ వల్ల రాయలసీమకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగిన లబ్ధిపై మంత్రి పయ్యావుల వివరించారు. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందులపై ఫైనాన్స్ శాఖ ప్రెజెంటేషన్ ఇచ్చింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పథకాలు అమలు చేసి తీరుదామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బకాయిలు ఎన్ని ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరా తీయగా.. లక్ష 30 వేల కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయని మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు.

# పోలీస్ కానిస్టేబుల్ ఈవెంట్స్‌లో అపశృతి..

మొదటి పేజి తరువాయి



లేదా? అనే ఒత్తిడికి యువత గురవుతుంటారు. ఇలాంటి మానసిక స్థితిలో పోటీలకు హాజరై అనేక మంది విఫలమవుతుంటారు. మరికొన్ని సందర్భాల్లో అసాధారణంగా రన్నింగ్ రేసు ట్రాక్ పైనే ప్రాణాలు కోల్పోతుంటారు. తాజాగా అటువంటి ఘటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చోటు చేసుకుంది. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్స్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షల్లో అపశృతి చోటు చేసుకుంది. ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరుకు చెందిన చంద్రశేఖర్(25) పోలీస్ కావాలని కలలు కన్నాడు. ఈ మేరకు ఇటీవల ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్‌కు అప్లై చేసి ఈవెంట్స్‌కు ప్రిపేర్ అయ్యాడు. ఈ మేరకు నేడు మచిలీపట్నంలో నిర్వహిస్తున్న దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యాడు. అయితే 1,600 మీటర్ల పరుగు పందెంలో చంద్రశేఖర్ పాల్గొనగా.. కాసేపటికే అతను సొమ్మసిల్లి పడిపోయాడు. అప్రమత్తమైన పోలీసు సిబ్బంది యువకుడిని కాపాడే ప్రయత్నం చేశారు. అక్కడే ఉన్న అంబులెన్స్ సిబ్బంది సైతం చంద్రశేఖర్ ప్రాణాలు నిలిపే ప్రయత్నం చేశారు. అయితే ఆ యువకుడు స్పందించకపోవడంతో హుటాహుటిన మచిలీపట్నం సర్వజన ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు వెంటనే చికిత్స ప్రారంభించి ప్రాణాలు నిలిపేందుకు ఎంతో శ్రమించారు. అయినప్పటికీ చంద్రశేఖర్ మృతి చెందారు. దీంతో అక్కడంతా విషాద వాతావరణం చోటు చేసుకుంది. త్వరలో తమ కుమారుడికి పోలీసు ఉద్యోగం వస్తుందని ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న ఆ తల్లిదండ్రులపై పిడుగు లాంటి వార్త పడింది. కుమారుడి మరణ వార్త విని గుండెలు పగిలేలా చంద్రశేఖర్ తల్లిదండ్రులు రోదిస్తున్నారు.

**మంత్రుల కుంభకోణాలు..**

అయ్యారో ఆధారాలతో సహా చెబుతామని షాకింగ్ కామెంట్స్ చేశారు. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి సినిమా డైలాగ్‌లకు మాత్రమే పరిమితమయ్యారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయిందని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతు బంధుపై తన విధి విధానాలు ఏందో చెప్పిందని అన్నారు. రాష్ట్ర రైతాంగం మీద కాంగ్రెస్ ప్రభుత్వ విధి విధానాలు ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. రైతు సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫల అయిందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శించారు. రైతు బంధును రైతు భరోసాగా పేరు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏం లేదని ఆరోపించారు. ఇవాళ(గురువారం) హైదరాబాద్‌లోని బీజేపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.... గడిచిన ఏడాది అంత కాంగ్రెస్ మోసాల సంవత్సరమని విమర్శించారు. కొత్త ఏడాదిలో అయినా కాంగ్రెస్ ప్రభుత్వం మంచి బుద్ధి అలవరచుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం ఇచ్చిన మొదటి హామీ రైతు రుణమాఫీ అని చెప్పారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క లేనిపోని గొప్పలు చెబుతున్నారని ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎద్దేవా చేశారు. రైతు కూలీలకు కేటాయించిన నిధులు ఎక్కడకు వెళ్లాయని ప్రశ్నించారు. 15లక్షల మంది ఉన్నట్లు రెవెన్యూ మంత్రి లెక్కలు చెప్పి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. రూ. 9వేల కోట్లను డిసెంబర్ 28వ తేదీలోగా రైతుల ఖాతాల్లో వేస్తామని చెప్పి సబ్ కమిటీ ఏర్పాటు చేశారని అన్నారు. ఇందుకోసం మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు , పొంగులేటి శ్రీనివాసరెడ్డితో సబ్ కమిటీ ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కమిటీ నివేదికను ప్రభుత్వానికి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఎల్లుండి జరిగే కేబినెట్ భేటీలో రైతు భరోసాపై సరైన నిర్ణయం తీసుకోవాలని అన్నారు. రబీ అయిపోయింది.. ఖరీఫ్‌లో రైతులకు ఎలాంటి ప్రోత్సాహం ఇస్తారో కేబినెట్‌లో నిర్ణయం తీసుకోవాలని ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు.

# రెవెన్యూ అధికారులకు సీఎం చంద్రబాబు క్లాస్..

మొదటి పేజి తరువాయి



త్వరలోనే పరిష్కారం అవుతాయని స్పెషల్ చీఫ్ సెక్రటరీ సిసోడియా చెప్పారు. మీకు ఓపిక ఉంది...ప్రజలకు ఓపిక ఉండాలి కదా? ప్రజలు ఎన్ని రోజులు ఎదురు చూస్తారని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. 22ఏ భూములు, ఇళ్ల స్థలాలు వెంటనే ఎందుకు పరష్కరించలేదని నిలదీశారు. మొత్తం సమస్యలు పరిష్కారం చేసి ఒక రిపోర్ట్ ఇస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.

**రెవెన్యూ సదస్సులతో భూ సమస్యల పరిష్కారం: మంత్రి అనగాని సత్యప్రసాద్**

రెవెన్యూ సదస్సులతో త్వరగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వైసీపీ ప్రభుత్వ పాపాల కారణంగా ఏపీలో భూ సంబంధ సమస్యలు విపరీతంగా పెరిగాయని ఆరోపించారు. రెవెన్యూ సదస్సులకు వస్తున్న అర్జీలే ఇందుకు తార్కాణమని అన్నారు. ఇప్పటి వరకు లక్షా 80 వేల అర్జీలు వచ్చాయని తెలిపారు. 13 వేల ఫిర్యాదులకు అక్కడిక్కడే పరిష్కరించామని అన్నారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో రెవెన్యూ సదస్సులకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యారని చెప్పారు. ఇప్పటి వరకు 6 లక్షల మంది రెవెన్యూ సదస్సులకు హాజరయ్యారని తెలిపారు. ఆర్ ఓ ఆర్‌లో తప్పులపై లక్షకుపైగా ఫిర్యాదులు వచ్చాయని చెప్పారు. భూమి సరిహద్దు సమస్యలపై 18 వేలకు పైగా అర్జీలు వచ్చాయన్నారు.రీసర్వే సమస్యలపై 11 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. అసైన్డ్ ఇళ్ల స్థలాలపై ఆరు వేలకు పైగా ఫిర్యాదులు, 22 ఏ భూముల అక్రమాలపై 4,500 ఫిర్యాదులు అందాయని మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడించారు.

**విద్యుత్ వ్యవస్థను తిరిగి గాడిలో పెడుతున్నాం: మంత్రి గొట్టిపాటి రవికుమార్**

మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి నాశనం చేసిన విద్యుత్ వ్యవస్థను తిరిగి గాడిలో పెడుతున్నామని విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. దేశంలోనే మొదటిసారిగా సౌర, పవన, బ్యాటరీ స్టోరేజ్‌తో ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని అన్నారు. దీని వల్ల 24గంటలూ నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయొచ్చని చెప్పారు. విద్యుత్ రంగంలో ఇదో విప్లవాత్మక మార్పు అనే చెప్పాలని అన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టికి ఈ నూతన ప్రాజెక్టు ఓ నిదర్శనమని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కుప్పకూలిన విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టినట్లే.. జగన్ చేసిన నష్టాలను వినూత్న విధానాలతో చంద్రబాబు భర్తీ చేస్తున్నారని ఉద్ఘాటించారు. దేశంలో మొట్టమొదటి ఇంటిగ్రేటెడ్ పవర్ ప్లాంట్ ఏపీలో ఏర్పాటు కానుందని అన్నారు. సోలార్, విండ్ , బ్యాటరీ ద్వారా 24 7 విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. హీరో కంపెనీకు చెందిన క్లీన్ టెక్ గ్రూప్ ఈ ప్లాంట్ ఏర్పాటు చేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.



## కేంద్రమంత్రి కింజిరపుకి నూతన సవంత్సర శుభాకాంక్షలు తెలుపుచున్న ఎన్ ఈ ఆర్

రణస్థలం **(కదిలించే వార్త) జనవరి 02:** కేంద్రమంత్రి వర్యులు కింజిరపు రామోహన్నాయుడు ను ఎచ్చర్ల శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్) కలుసుకొని నూతన స్వంత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో కూటమి నేతలు పలువురు పాల్గొన్నారు.

## ఉద్యమ నేత అచ్చెన్నాయుడు మృతి ఉపాధ్యాయ లోకానికి తీరనిలోటు



రణస్థలం **(కదిలించే వార్త) జనవరి 02:** శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యాయ ఉద్యమ నేత సువ్వారి అచ్చెన్నాయుడు మంగళవారం రాత్రి ఏడు గంటలకు శ్రీకాకుళంలో తన స్వగృహంలో స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాం. అనేక ఆటుపోట్లను తట్టుకొని ఉపాధ్యాయ సమస్యల సాధనకు నిరంతరం కృషిచేసిన మహనీయుడు అచ్చెన్నాయుడని పలువురు పేర్కొన్నారు. ఆయన మరణం ఏ పి టి ఎఫ్ కు ఉపాధ్యాయులకు తీరని లోటుని రణస్థలం మండలం ఏపీటీఎఫ్ గౌరవ అధ్యక్షులు పున్నాన నరసింహులు నాయుడు, మన్నే కృష్ణానందం, బాలి రామనాయుడు, బొంతు అప్పలనాయుడు, సిహెచ్ కోటేశ్వరరావు లన్నారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తేవడంతో పాటు సంఘ శ్రేయస్సుకు ఆయన చేసిన కృషి సేవలు ఎనలేనివని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చెన్నుపాటి మంజుల, కొప్పల భానుమూర్తి లు తెలిపారు. ఉపాధ్యాయ జీవోలు పట్ల మంచి అనుభవం కలిగి ప్రతీ జిఒ పట్ల అనర్గళంగా అవగాహన కలిగిన మహా మేధావి అని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. అచ్చెన్నాయుడు మృతి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ వర్గానికి తీరని లోటని పలువురు పేర్కొన్నారు. గత నాలుగు రోజులుగా ఆయన మృత్యువుతో పోరాడి ఓడిపోయారు. అచ్చెన్నాయుడు మృతి పట్ల ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నేతలు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సర్వత్రా కోరారు.

## ప్రజల రెవెన్యూ సదస్సు సద్వినియోగం చేసుకోండి




చిలమత్తూరు మండలం **(కదిలించే వార్త) జనవరి 02:** కొత్తపల్లి పంచాయతీలో గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది.ప్రజల కొరకు ప్రజల సమస్యల కొరకే కూటమి ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న మండల తహసిల్దార్ యునష్ బాబు నేరుగా ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకొని కొన్నింటిని అక్కడికక్కడే పరిస్కరిస్తూ ..ఈ సదస్సులో ఏమేమి సమస్యలు పరిస్కారం అవుతాయో ప్రజలను ఉద్దేశించి యొనష్ బాబు మాట్లాడారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన తమ భూముల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఒక వేదికగా నిలుస్తమని పేర్కొన్నారు.ప్రజలు ఏ సమస్యలైనను రెవెన్యూ సదస్సులలో అర్జీల రూపంలో నివేదించవచ్చని తెలిపారు,ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది మండల టీడీపీ నాయకులు అంజినప్ప, నందిశప్ప,అశ్వర్తప్ప,నాగేంద్ర,వేణుగోపాల్,పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నేడు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం తరలి రండి టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సోంపాల్యం నాగభూషణం



తనకల్లు **(కదిలించే వార్త) జనవరి 02:** కదిరి నియోజకవర్గం శాసనసభ్యులు టీవీకందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 3.00 గంటలకు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం పి వి ఆర్ ఫంక్షన్ హాల్ నందు (మదనపల్లి రోడ్డు ) కలదు... కావున, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ నాయకులు, యూనిట్ ఇంచార్జ్, క్లస్టర్ ఇంచార్జ్ , బూత్ కన్వీనర్లు, బూత్ కమిటీ, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, పార్లమెంట్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ కమిటీ సభ్యులు మరియు అనుబంధ కమిటీ సభ్యులు,ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు, సోషల్ మీడియా ,ఐటిడిపి, తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు రైతు ,తెలుగుదేశం పార్టీకి సంబంధించిన అనుబంధ సంస్థల వారు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు సోంపాల్యం నాగభూషణం పిలుపునిచ్చారు

## డాక్టర్ మన్మోహన్ సింగ్ సంతాప సభ శ్రీ సత్య సాయి జిల్లా కదిరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాప సభ




కదిరి రూరల్ **(కదిలించే వార్త) జనవరి 02:** ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి .సత్యసాయి జిల్లా డిసిసి అధ్యక్షులు ఎన్ హెచ్ ఇనాయతుల్లా కదిరి కాంగ్రెస్ సీనియర్ నాయకులు నగిరి శ్రీహరి ప్రసాద్ గారి ఆదేశాల మేరకు మన్మోహన్ సింగ్ సంతాప సభ చిలమత్తూరు మోహన్ గాంధీ ఆధ్వర్యంలో ఇందాదుల్లా ఖాన్ ఖుదా బకాష్, అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కదిరి కాంగ్రెస్ నాయకులు చిలమత్తూరు మోహన్ గాంధీ మాట్లాడుతూఆర్థిక సంస్కరణల పితామహుడు, భారత దేశ ఆర్థికరూపశిల్పి డాక్టర్ మన్ మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు సమాచార హక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఆహార భద్రతా చట్టం, తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ మన్మోహన్ సింగ్

**దేశ ప్రధానిగా, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా,అయన అందించిన సేవలు మరువలేనివి**

డాక్టర్ మన్మోహన్ సింగ్ సారథ్యంలో భారత దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. అలాగే ప్రపంచాన్ని కుదిపేసిన ఆర్థిక మాంద్యం ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై పడకుండా గాడిలో పెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ గారిదని,వారి సేవలను గుర్తు చేసుకోవడం జరిగింది. సైలెంట్ ప్రైమ్ మినిస్టర్ అంటూ తనను ప్రస్తావించడాన్ని మన్మోహన్ సింగ్ ఖండించేవారు అని . తాను మిగతావారిలా మీడియాతో మాట్లాడేందుకు భయపడేవాడిని కాదని చెప్పేవారు అని,విదేశీ పర్యటనలు ముగించి వచ్చేటపుడు ఆయన విమానంలోనే ప్రెస్ మీట్ నిర్వహించేవారు,ఏ అంశాన్ని మీడియా లేవనెత్తినా అనర్గళంగా మాట్లాడేవారు. 2004-2014 మధ్య కాలంలో ఆయన ప్రధానిగా 117 సార్లు ప్రెస్ మీట్ నిర్వహించారు. విదేశాల్లోనూ ప్రెస్ మీట్ లో మాట్లాడేవారు అని అయన సేవలను చిలమత్తూరు మోహన్ గాంధీ కొనియాడారు. సంతాప సమావేశానికి హాజరై నివాళులు అర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇందాదుల్లా ఖాన్ ,మాజీ పట్టణ అధ్యక్షుడు స్ కె కె ఖుదబకష్ అశ్రాఫ్ కదిరి మహిళా అధ్యక్షురాలు నీలోఫర్ మైనార్టీ ప్రెసిడెంట్ శోకత్ అలీ ఖాన్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ వెల్డర్ బావ షేక్ఇర్ఫాన్ తనకల్లు మాస్తాన్ ఇస్మాయిల్, చందు, మహేష్, జాఫర్ పాల్గొన్నారు.

# కాంటాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ సమ్మెకు మద్దతు ప్రకటించిన ఎస్.ఎఫ్.ఐ గుగులోతు సూర్య ప్రకాష్ ఎస్.ఎఫ్.ఐ జిల్లా కో - కన్వీనర్ .

శ్రమ దోపిడీకి గురవుతున్నా కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్.

ఆశ్రమ పాఠశాల సి.ఆర్.టి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం.

ప్రభుత్వాలు మారిన పాలకుల విధానాలు మారడం లేదు.

బయ్యారం మండలం ఇర్సులపురం ఆశ్రమ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం తో కలిసి సమ్మెకు మద్దతు.




ఉమ్మడి వరంగల్ జిల్లా **(కదిలించే వార్త) జనవరి 02:** ఉమ్మడి వరంగల్ జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ గత 20 సంవత్సరాల నుండి చాలీచాలని వేతనాలతో మారుమూల గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తూ గిరిజన విద్యార్థుల సర్వోతో ముఖాభి వృద్ధికి నిరంతరం కృషి చేస్తు, గిరిజన విద్యాభివృద్ధికి సి.ఆర్.టి టీచర్ల పాత్ర చాలా కీలకమైనది అని గుగులోతు సూర్య ప్రకాష్ తెలిపారు. ప్రజా ప్రభుత్వంతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఏడాది కాలం గడుస్తున్నా ఇప్పటివరకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని గత ప్రభుత్వం లాగే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా అధికార పక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా వ్యవహరిస్తూ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరికి కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. మహబూబాబాద్ జిల్లాలో మొత్తం 25 ఆశ్రమ పాఠశాలలో దాదాపు 6810 విద్యార్థులు వుండగా అందులో 109 మంది సి.ఆర్.టి ఉద్యోగులు వున్నారని, సిఆర్టి ఉద్యోగుల సమ్మె ద్వారా గిరిజన విద్యార్థులకు పాఠాలు ఆగడమే కాక విద్యార్థులు ఫెయిల్ అయ్యే ప్రమాదం ఉందని అవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సి.ఆర్.టి ఉద్యోగుల ప్రధానమైన డిమాండ్స్ ఏమనగా 1) గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రాథమిక విధులు నిర్వహిస్తున్న (సి.ఆర్.టి) కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ లకు వెంటనే మినిమం టైం స్కేల్ ఉద్యోగ భద్రత కల్పించాలి. 2) సి.ఆర్.టి టీచర్ల సర్వీసులను క్రమ బద్ధీకరించాలి. 3) ప్రతి నెల ఒకటవ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి. 4) మహిళా సి.ఆర్.టి లకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు వర్తింపజేయాలి.5) ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయిన సి.ఆర్.టి లకు 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. 6) సి.ఆర్.టి లకు ప్రావినెంట్ ఫండ్ సౌకర్యం కల్పించాలి. 7) 61 సంవత్సరాలు నిండిన సి.ఆర్.టి లకు 20 లక్షల రూపాయలు రిటర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి. 8) లందరికీ హెల్త్ కార్డు సౌకర్యాన్ని అందించాలి అని ఈ డిమాండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, లేనియెడల సి.ఆర్.టి ఉద్యోగుల తో కలిసి, విద్యార్థులను భారీ సంఖ్యలో తరలించి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల టీచర్స్ వార్డెన్ వాలు నాయక్, లాలయ్య, అంజయ్య, నాగేశ్వర్, రామయ్య, వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులు భూక్యా రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించిన మంత్రి సీతక్క

ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

మరణం భారత దేశానికి తీరని లోటు.

కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేయాలి.

కార్యకర్తలకు అండగా ఉంటాం.

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలి.

ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా నాయకులు కృషి చేయాలి.


పేదల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది.

అరవై యేండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహెూన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్.

దేశంలో ఆధార్ కార్డును తీసుకువచ్చిన ఘనత కూడా మన్మోహన్ దే.

ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి పేదవారికి ప్రతి నెల 5 కేజీల బియ్యాన్ని అందించిన ఘనత కూడా మన్మోహన్ దే.

పని చేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తాం.






ములుగు **(కదిలించే వార్త) జనవరి 02:** ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలోని సోమలగడ్డ క్రాస్ రోడ్డు ఎదుట ఉన్న పి.ఎస్.ఆర్. గార్డెన్స్ లో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని సంతాప సభ ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమీక్ష సమావేశం ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని, వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రస్తుత పాకిస్తాన్‌లోని పంజాబ్‌లో 1932లో జన్మించారు. పంజాబ్ యూనివర్సిటీలో విద్యాభ్యాసం పూర్తయ్యాక కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ పూర్తిచేశారు. మన్మోహన్ సింగ్ 2004 నుంచి 2014 వరకు రెండు పర్యాయాలు భారత ప్రధానిగా పనిచేశారు. 2004 లోక్ సభ ఎన్నికల్లో అటల్ బిహారీ వాజ్ పేయి నేతృత్వంలోని ఎన్డీయేపై కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత ఆయన తొలిసారిగా 2004లో భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. 2009 నుంచి 2014 వరకు రెండోసారి పదవిలో కొనసాగారు. పీవీ నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో 1991-1996 మధ్య మన్మోహన్ సింగ్ ఆర్థికమంత్రిగా కూడా పనిచేశారు. పీవీ నరసింహారావును ఆర్థిక సంస్కరణల పితామహునిగా భావిస్తారు. పీవీ విధానాల అమలులో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. భారత్‌కు 13వ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించే ముందు ఆయన అనేక బాధ్యతాయుతమైన పదవులు నిర్వహించారు.

1982 నుంచి 1985వరకు రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్‌గా పనిచేశారు.

1985 నుంచి 1987 వరకు ప్లానింగ్ కమిషన్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు.

1991లోయూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చైర్మన్‌గా నియమితులయ్యారు.

ఆర్థికమంత్రిగా పీవీ నరసింహారావు నామినేట్ చేసే సమయానికి మన్మోహన్ సింగ్ యూజీసీ చైర్మన్‌గా ఉన్నారు.

1991 జూన్‌లో కేంద్రమంత్రి బాధ్యతలు స్వీకరించిన మన్మోహన్ సింగ్ అదే ఏడాది అక్టోబరులో రాజ్యసభ ఎంపీ అయ్యారు.

అస్సాం నుంచి వరుసగా ఐదుసార్లు రాజ్యసభ ఎంపీగా పనిచేశారు.

2019లో ఆయన రాజస్థాన్ నుంచి రాజ్యసభకు వెళ్లారు.


ఇంగ్లీషు, ఉర్దూలో అనర్గళంగా మాట్లాడగల మన్మోహన్ సింగ్ మేధావిగా గుర్తింపు పొందారు. భారత దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. వారి మరణం మమ్మల్ని దిగ్భ్రాంతికి గురి చేసింది అని, వారి మృతి పట్ల సంతాపాన్ని తెలియజేశారు. అదేవిధంగా దేశంలో ఆధార్ కార్డు వ్యవస్థను, రేషన్ కార్డు వ్యవస్థను, ఆహార భద్రత చట్టం తీసుకొచ్చిన ప్రధాన వ్యక్తి మన్మోహన్ సింగ్ అని సోనియమ్మ ఆదేశాల ప్రకారం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో పని చేయాలి అని, ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోపు ప్రభుత్వం పెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని, మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఉచిత ద్వాక్రా రుణాలు ఇచ్చి మహిళలను అభివృద్ధి పథంలో నడుపుతున్నదని, రైతులకు పెద్ద పీట వేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు 2018 నుండి డిసెంబర్ 9 2023 వరకు పంట రుణాలు తీసుకున్న వారికి 2 లక్షల పంట రుణమాఫీ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, రైతు భరోసా కూడా నూతన సంవత్సరం సందర్భంగా రైతులకు అందిస్తాం అని, రైతు కూలీలకు కూడా 12000 రూపాయల భరోసా అందిస్తాం అని కాబట్టి ప్రతి ఒక్క పథకం కూడా గడప గడపకు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నేను ఉంటానని, ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులకు అందేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత పదవులు దక్కుతాయని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, ములుగు జిల్లా రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్ప ఆలయ 13వ వార్షికోత్సవం

కనుల విందుగా మహా పడిపూజ.

భక్తి పారవశంలో మునిగిన అయ్యప్ప స్వాములు.

శరణు ఘోషతో దద్దరిల్లిన ఆలయ ప్రాంగణం.



పరకాల **(కదిలించే వార్త) జనవరి 02:** హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో 13వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగినది. అయ్యప్ప స్వాములు భక్తి పారవశంతో భజనలు చేస్తూ స్వామికి మహా పడిపూజ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మాణిక్యం బాపూరావు గురుస్వామి ఆధ్వర్యంలో అఖిల్ శర్మ, దత్తు శర్మ అర్చకులతో పరకాల పట్టణానికి చెందిన కానుగుల గోపీనాథ్ దంపతులు మహా పడిపూజ నిర్వహించారు. పరకాల పట్టణ చుట్టుపక్కల మండలం నుండి అయ్యప్ప స్వాములు భారీగా చేరుకొని భజన చేస్తూ భక్తి పారవశంతో మునిగి తేలారు. అయ్యప్ప స్వాములు స్వామియే శరణమయ్యప్ప అంటూ శరణు ఘోషతో ఆలయ ప్రాంగణం ప్రతి ధ్వనించింది. పూజ అనంతరం అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాధన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజెపి కాంటెస్ట్ స్టేట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, పరకాల పట్టణ మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, ఆలయ చైర్మన్ సాయిని దేశపతి, అయ్యప్ప స్వాములు దంచనాల రాజు, చాట్ల రజినీకాంత్, ఎండిగ శ్రీనివాస్, శనిగిరం శ్రీనివాస్, సంఘ పురుషోత్తం , ఎదుల రమేష్, ఐలీ విజయ్, కుక్కల విజయ్ కుమార్, వీర్ల విజయ్, సనత్ కుమార్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, **(కదిలించే వార్త) జనవరి 02:** వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్ తో కలిసి రోడ్డు భద్రతా మాసోత్సవాల సంబంధిత వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు, ఇతర వాహనాల చోధకులు సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ కూడళ్ళ వద్ద సిగ్నల్స్ ను తప్పనిసరిగా అనుసరించాలని, నియంత్రిత వేగంతో వాహనాన్ని నడపాలని తెలిపారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, మద్యం సేవించి వాహనం నడుపకూడదని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, పొల్యూషన్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటుందని, వేగ నిరోధకాలతో పాటు వాహనదారులు అర్థమయ్యే విధంగా ప్రమాద ప్రాంతాలు, మూలమలుపు ఇతర అన్ని ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా రవాణా శాఖ నుండి సేవలను మరింత వేగంగా అందించడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రతా నియమ, నిబంధనలను వివరిస్తూ ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు, వేయి గొంతులకు సంపూర్ణ మద్దతు ఓయూ జేఏసీ నేత ప్రజాకవి దరువు అంజన్న



మందమర్రి, **(కదిలించే వార్త) జనవరి 02:** ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 3న తలపెట్టిన లక్ష డప్పులు, వేయి గొంతులు కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఓయూ జేఏసీ నేత ప్రజాకవి దరువు అంజన్న తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 33 జిల్లాలోని బీసీ కవులు కళాకారులు న్యాయపోరాటమైన ఎస్సీ వర్గీకరణకు ఊరూరా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అన్నారు. మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా సుధీర్ఘ పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం చేస్తున్న పోరాటం న్యాయమైనదేనని సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ పై స్పష్టమైన తీర్పునిచ్చిందని ఆయన తెలిపారు. ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నాయన్నారు. కొందరు మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇప్పటికైనా వారి ప్రయత్నాలు మానుకొని మందకృష్ణ మాదిగకు బేషరతుగా మద్దతు నివ్వాలని ఆయన కోరారు. ఫిబ్రవరి 3న జరిగే లక్ష డప్పులు, వేయి గొంతులు కార్యక్రమానికి లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కళ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నకిరేకంటి కిరణ్ కుమార్, ప్రజా సంఘాల నాయకులు సత్యం రెడ్డి, శశిధర్ రెడ్డి లు పాల్గొన్నారు.

## సహకార సంఘాలు రైతులకు విశిష్ట సేవలు అందించాలి జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, **(కదిలించే వార్త) జనవరి 02:** సహకార సంఘాలు రైతుల పరపతిని పెంచి, ఆర్థికంగా పరిపుష్టం కావాలని, రైతులకు విశిష్టమైన సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రాథమిక వ్యవసాయ సహాయక సంఘాల పునర్విభజన అంశంపై జిల్లా సహకార అధికారి బి సంజీవరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు శంకర్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ఏజిఎం రామకృష్ణ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి సహకార సంఘాల ప్రతినిధులు, మండల వ్యవసాయ అధికారులు, బ్యాంక్ మేనేజర్లు, సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ మాట్లాడుతూ, జిల్లాలో రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదనలు సమర్పించే సమయంలో సహకార సంఘాల ఆర్థిక పరిపుష్టిత, వ్యాపార లావాదేవీలు, సంఘ సిబ్బంది వివరాలు, భౌగోళిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని, రైతులకు ఉపయోగపడే విధంగా పునర్విభజన జరగాలని తెలిపారు. గ్రామీణ రైతుల అవసరాల ప్రాతిపదికన నూతనంగా ఏర్పాడిన రెవెన్యూ మండలాల ప్రాతిపదికన రైతు సహకార సంఘాల పునర్విభజన చేయాలన్నారు. సహకార సంఘాల పునర్విభజన రైతులకు ప్రయోజనకరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సొంతింటి పథకం అమలుకై మంత్రులకు సిఐటియు వినతిపత్రం



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,(కదిలించే వార్త) జనవరి 02:సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక పెండింగ్ అంశాల పరిష్కారానికై సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) చేస్తున్న ఆందోళన కార్యక్రమాలలో భాగంగా గురువారం హైదరాబాద్ తెలంగాణ సచివాలయంలో సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు సొంత ఇంటి పథకం, అలవెన్సులపై ఐటి మాఫీ, మారు పేర్లు, సంస్థకు రావలసిన 33 వేల కోట్ల బకాయిల చెల్లింపు వంటి సమస్యలు త్వరగా పరిష్కరించాలని కోరుతూ సిఐటియు అన్ని బ్రాంచీ ల అధ్యక్ష కార్యదర్శులతో కలిసి వినతి పత్రం అందజేశారు. సొంతింటి పథకం అమలు వలన అటు యాజమాన్యానికి, ఇటు ప్రభుత్వానికి ఎలాంటి భారం పడకుండా అమలవుతుందనే విషయాన్ని వివరించడంతో వారు సానుకూలత వ్యక్తం చేసి, త్వరలో ఈ విషయంపై యూనియన్ తో మరొక సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని యూనియన్ సలహాదారుడు భూపాల్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు లు తెలిపారు. దీనికి యూనియన్ నాయకులు సానుకూలత వ్యక్తం చేస్తూ, త్వరలో పరిష్కారం కొరకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్, శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు గుల్ల బాలాజీ, అంబాల శ్రీనివాస్, ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమౌళి, మెండె శ్రీనివాస్, మేదరి సారయ్య, ఉపాధ్యక్షులు ఎస్కే గౌస్, ఈద వెంకటేశ్వర్లు, అర్జీ 2 అధ్యక్ష కార్యదర్శులు రాంప్రసాద్, కుంట ప్రవీణ్ కుమార్, అర్జీ 3 నాయకులు రవికుమార్, శ్రీనివాస్, కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# రజకుల ఉన్నతే చంద్రబాబు లక్ష్యం.

-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.



అమరావతి,(కదిలించే వార్త) జనవరి 02:రజకుల ఉన్నతే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ సావిత్రి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, టీడీపీ ప్రభుత్వాలతోనే రజకులకు మేలు జరుగుతోందన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబునాయుడు రజకుల ఉన్నతికి పలు పథకాలు అమలు చేశారన్నారు. 1994-2004, 2014-19 మధ్యకాలంలో రజకుల అన్ని విధాలా అభివృద్ధి చేసేలా పథకాలు అమలు చేశారన్నారు. స్వయం ఉపాధి కోసం ఆదరణ పథకం పేరుతో రజకులకు అవసరమైన పనిముట్లు, పాత్రలు అందజేశారన్నారు. సొసైటీలు ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలు అందజేశారన్నారు. దోబీఘాట్ల నిర్మాణం చేపట్టామని, 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందించామన్నారు. తరవాత వచ్చిన జగన్ అన్ని కులాల మాదిరిగానే రజకులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. టీడీపీ అమలు చేసిన పథకాలను నిలిపేసి, జగనన్న చేదోడు పేరుతో ఏడాదికి రూ.10 వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. మరోసారి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడంతో, రజకులకు మంచిరోజులు వచ్చాయన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ సావిత్రికి మంత్రి దిశానిర్దేశం చేశారు. తనకు చైర్ పర్సన్ గా అవకాశమిచ్చిన సీఎం చంద్రబాబుకు, అందుకు సహకరించిన మంత్రి సవితకు సావిత్రి ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానని, ప్రభుత్వ పథకాలను అర్హులకే చేర్చేలా కృషి చేస్తానని సావిత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేబినెట్ సమావేశంలో సహచర మంత్రులతో కలిసి పాల్గొన్న,మంత్రి సవితమ్మ.





అమరావతి (కదిలించే వార్త) జనవరి 02:సచివాలయంలో సీఎం నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో సహచర మంత్రులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ.వివిధ ప్రతిపాదనలపై చర్చించిన రాష్ట్ర మంత్రివర్గం.

# బాధ్యతగా పని చేయండి.. వైద్య సిబ్బందికి కాలవ హెచ్చరిక.



కనేకల్(కదిలించే వార్త) జనవరి 02:వైద్యులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సూచించారు. కనేకల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో బుధవారం నిర్వహించిన ఆస్పత్రి సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్పత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన, ప్రారంభోత్సవం తన చేతుల మీదుగా జరగడం ఎంతో ఆనందానిచ్చిందన్నారు. 30 పడకల ఆస్పత్రిలో 29 మంది వైద్య సిబ్బంది పనిచేస్తున్నా... ప్రజల్లో అవగాహన లోపంతో ఎక్కువ మంది ఉపయోగించుకోలేక పోతున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. మెరుగైన వైద్య సేవలు అందుతాయన్న నమ్మకం, విశ్వాసాన్ని ప్రజలకు కల్పించాలని సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేస్తే... రోగుల సంఖ్య తప్పక పెరుగుతుందన్నారు. ఆస్పత్రికీ మంచి పేరు వస్తుందన్నారు. వచ్చిన వారిని సిబ్బంది గౌరవిస్తూ మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రజలు వైద్య సేవలు పొందలేకపోతే ప్రభుత్వ సొమ్ము వృథా అవుతుందని హెచ్చరించారు. ఇది తొలి సమావేశం కావడంతో ఎక్కువ లోతుపాతుల్లోకి వెళ్లడం లేదన్నారు. రాబోయే సమావేశాల్లో ప్రగతి నివేదిక. ముందే తెప్పించుకుని విశ్లేక్షిస్తామన్నారు. ప్రజాభిప్రాయాన్ని కూడా పరిగణలోకి తీసుకుని సమీక్ష చేస్తామని గుర్తుచేశారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం చేస్తున్నట్లు తేలితే తప్పక చర్యలు ఉంటాయన్నారు. ఇదే నేపత్యంలో బాధ్యతా యుతంగా పనిచేసే వారికి అభినందనలు, ప్రోత్సాహం లభిస్తుందని వివరించారు. గత ప్రభుత్వం కంటే... మన ప్రభుత్వంలో పనితీరు మెరుగైందని ప్రజలు విశ్వసించేలా పనిచేయాలని సూచించారు. రాయదుర్గం పట్టణ ఆస్పత్రితో సమానంగా ఇక్కడ సిబ్బంది, వసతులు, సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కేవలం క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించగలిగితే ఆస్పత్రి రావటానికి ప్రజలు అలవాటు పడరతారన్నారు. మొదటి నుండి ఆస్పత్రిలో చూపించుకుంటే సురక్షిత ప్రసవానికి వీలవుతుందని గర్భిణులకు సూచించారు. ప్రసవం తరువాత బాలింతలు కూడా మంచి ఆరోగ్యం, బిడ్డ సంరక్షణకు అవసరమైన సేవలు పొందవచ్చన్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది. మరింత మెరుగ్గా... ఆలాగే రాబోయే రోజుల్లో మరింత మెరుగ్గా పనిచేస్తూ ముందుకు వెళ్లాలన్నారు. కష్టపడి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఆస్పత్రి సలహా మండలి సభ్యులు సంపూర్ణ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సలహా మండలి సభ్యులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యం

## జిల్లా షీ టీం, జిల్లా సాధికారిక హబ్




మంచిర్యాల జిల్లా ప్రతినిధి,(కదిలించే వార్త) జనవరి 02:ఆకతాయిల ఆట కట్టించి, మహిళలకు రక్షణ కల్పించడమే షీ టీం కర్తవ్యమని జిల్లా షీ టీం, జిల్లా మహిళ సాధికారిక హబ్ సభ్యులు తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని సినిమా వాడలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఆదేశాల మేరకు జిల్లా షీ టీం, జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు మహిళ సాధికారిక హబ్ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ వి హేమ మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న షీ టీం, దాని ప్రాముఖ్యత, నిర్వహించే విధులు గురించి, మానవ అక్రమ రవాణా, ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు, దాని పరిణామాల గురించి, ఈవ్ టీజింగ్, టి సేఫ్ యాప్ అప్లికేషన్ గురించి, సోషల్ మీడియా, దాని పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్, సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ




రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న నేరాలు, వాటి నుండి ఎలా రక్షణ పొందాలి, మహిళా రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా నష్టాల గురించి, లాభాల గురించి అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని మహిళలు, బాలబాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ, సేవలు అందించడం జరుగుతుందని, రాష్ట్రంలో షీ టీమ్స్ కు ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు, బాలికలు, విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి, సేవలు అందిస్తామన్నారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేయాలని, వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్ నెంబర్ కు తెలపాలని, షీ టీమ్ పోలీసుల ద్వారా విద్యాసంస్థల వద్ద, రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్ లలో నిత్యం తిరుగుతూ, నిఘా ఉంటుందన్నారు. మహిళా సాధికారక హబ్ ఫైనాన్షియల్ లిటరసీ లిప్సిక మాట్లాడుతూ, భేటీ బచావ్- భేటీ పడావ్ పథకం, పిసిపిఎన్ డీటీ యాక్ట్ (గర్భస్థ శిశువు లింగనిర్ధరణ చట్టం) లింగ వివక్షత, లింగ సమానత్వం, బాల్యవివాహాల నిరోధక చట్టం, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, సీనియర్ సిటిజెన్ హెల్ప్ లైన్ నంబర్ 14567, ఫోక్సో ఆక్ట్, నేషనల్ ఎమర్జెన్సీ నెంబర్ 112, సుకన్య సమృది యోజనా, మిషన్ వాత్సల్య, ఆడ పిల్లల ప్రాముఖ్యత గురించి, మహిళా సాధికారత, మొదలగు హెల్ప్ లైన్ నెంబర్లను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షి టీమ్ సిబ్బంది కానిస్టేబుళ్లు శ్రావణ్ కుమార్, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి కలిసి పనిచేద్దాం.

-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పిలుపు.

అమరావతి,(కదిలించే వార్త) జనవరి 02:రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కలిసి పనిచేద్దామని ఉద్యోగులకు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను కలిసి పలు ఉద్యోగ సంఘ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, గాడి తప్పిన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించడానికి సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో ఉద్యోగులు తీవ్ర వేధింపులకు గురయ్యారన్నారు. రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులు సైతం అందలేదన్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి, జైలు పాలు చేశారన్నారు. చివరికి జీతాలు, పెన్షన్లు సైతం సకాలంలో వచ్చిన సందర్భంలేదన్నారు. ఇటువంటి సమయంలో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి ఉద్యోగులు అండగా నిలిచారన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, అధికారంలోకి రాగానే ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ప్రస్తుతం గాడి తప్పిన రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. ఆయనకు అండగా నిలిచి, రాష్ట్రాభివృద్ధికి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమరావతి







జేఏసీ ప్రతినిధులు బొప్పరాజు వెంకటేశ్వరరావు, ఇతర ఉద్యోగ సంఘ నాయకులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**మంత్రికి శుభాకాంక్షల వెల్లువ.**

నూతన సవంత్సరం సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు వెలగపూడిలో రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకటి వెంకటగురుమూర్తి, ఆర్యవైశ్య కార్పొరేషన్ దూండి రాకేశ్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, చేనేత, జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత, కమిషనర్ రేఖారాణి, బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సూర్యకుమారి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లికార్జున, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చాలా ఏళ్లుగా అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు ఇప్పుడే మోక్షం వచ్చింది.

-సీఎం చంద్రబాబు గ్రామాల అభివృద్ధికి ప్రధాన్యత ఇస్తున్నారు

-రోడ్డు పనులు పరిశీలనలో ఎమ్మెల్యే పరిటాల సునీత

-పనులు నాణ్యతగా ఉండాలని ఆదేశించిన ఎమ్మెల్యే సునీత

-వ్యవసాయ క్షేత్రంలో కొబ్బరి తోటను పరిశీలించిన సునీత

రాప్తాడు (కదిలించే వార్త) జనవరి 02:చాలా ఏళ్ల అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే మోక్షం వచ్చిందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ పరిధిలోని ఎగువపల్లి (కొత్తగేరి) గ్రామంలో బస్టాండ్ సెంటర్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు 30లక్షలతో నిర్మించిన బిటి రోడ్డును ఆమె పరిశీలించారు. చాలా ఏళ్లుగా ఈ రోడ్డు అధ్వాన్నంగా ఉన్నప్పటికీ వైసీపీ ప్రభుత్వంలో పట్టించుకోలేదు. ఎమ్మెల్యే సునీత అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రోడ్డుకు మోక్షం వచ్చింది. 1కిలోమీటర్ మేర రోడ్డును వేయించారు. ప్రస్తుతం రోడ్డు పనులు పూర్తయ్యాయి. రోడ్డు



నాణ్యతను ఆమె పరిశీలించారు. అలాగే రామగిరి మండలం నసనకోట పంచాయతీ వెంకటాపురంలో 60లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లను కూడా పరిశీలించారు. పనులు నాణ్యతలో రాజీ పడవద్దని



కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో రోడ్లకు మోక్షం వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ముఖ్యమంత్రి



చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మరోవైపు కనగానపల్లి మండలం



నరసంపల్లి వ్యవసాయక్షేత్రంలో ఆమె చీనీ, కొబ్బరి పంటలను పరిశీలించారు. దిగుబడి భారీగా రావడంతో ఎమ్మెల్యే సునీత హర్షం వ్యక్తం చేశారు.

# ధర్మవరం పట్టణంలో,మెగా జాబ్ మేళానీ సద్వినియోగం చేసుకోండి.

-మంత్రి సత్యకుమార్ యాదవ్.

ధర్మవరం (కదిలించే వార్త) జనవరి 02:శ్రీ సత్య కుమార్ యాదవ్ గారు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యా భివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో, సంస్కృతి సేవా సమితి సహకారంతో సుమారు బహుళ జాతీయ 90 కంపెనీలు హాజరు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, సత్య కుమార్ యాదవ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జనవరి 09, 2025 వ తేదీన గురువారం ఉదయం 9-00 గంటలకు ధర్మవరం లోని స్థానిక బత్తలపల్లి రోడ్ లోని, సి ఎన్ బి,కళ్యాణ మండపంలో, దాదాపు 90 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని సత్య కుమార్ యాదవ్ తెలియజేశారు.ఈ మెగా జాబ్ మేళా లో బహుళ జాతీయ 90 కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. మెగా జాబ్ మేళాలో టెకమహీంద్రా , ఎదుబ్రిడ్జిఇండియా ( క్యాపజెమినీ ), హ్యుందాయ్ మోటార్స్ , టాటా ఎలక్ట్రానిక్స్ , జేవై సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ , ఫ్లిప్ కార్ట్, హెటేరో డ్రగ్స్ , జెనపాక్ట్ ,టెకవిష్ సాఫ్ట్వేర్ , డాక్టర్ రెడ్డిస్ జోయాలుక్కస్ , కియా మోటార్స్, ముతూట్ ఫైనాన్స్, క్వెస్ కార్పొరేషన్ , గ్రీన్ టెక్ ,వెట్రో టెకసాఫ్ట్ సొల్యూషన్స్ , అల్ సెక్ టెక్నాలజీస్, అపోలో ఫార్మసీ,బీట్స్ సాఫ్ట్ సొల్యూషన్స్ ,ఎంపావర్మెంట్ సొల్యూషన్స్ , అడెక్కో సొల్యూషన్స్ ,ఆగిల్ ఎయిర్పోర్ట్ సర్వీసెస్ ,ఇగ్నెయస్ ఐటీ ప్రయివేట్ సొల్యూషన్స్



,అమర్ రాజా బ్యాటరీస్ ,కె ఎమ్ ఎల్ ,థ్రెడ్స్ ఐటీ ప్రయివేట్ లిమిటెడ్ ఎయిల్ డిక్సన్ , లాంటి 90 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొనుచున్నాయన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ /ఎమ్ . ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 50 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు , 9182288465, 9490442576, 9390176421 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు లో రిజిస్టర్ చేసుకోగలరు.

# జిల్లా కలెక్టర్ ను, ఎస్ పి,నీ కలసి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలియజేసిన, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ.





అనంతపురం (కదిలించే వార్త) జనవరి 02:జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ని, జిల్లా ఎస్పీ పి.జగదీష్ ని కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నూతన సంవత్సరం సందర్భంగా గురువారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ను కలిసి అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కలెక్టర్ కూడా ఎంపీకి తిరిగి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను ఎంపీ తెలియజేయగా, జిల్లా ఎస్పీ కూడాఅనంతరం ఎంపీకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మని ఎంపి శుభాకాంక్షలు తెలుపగా, జెసి కూడా ఎంపీకి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

# సైన్స్ ఎగ్జిబిషన్ లో విద్యార్థుల ప్రతిభ.



కణేకల్,(కదిలించే వార్త) జనవరి 02:కనేకల్ నందు గురువారం రోజున బాలుర ఉన్నత పాఠశాల నందు సైన్స్ ఎగ్జిబిషన్ డెవలప్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అన్ని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. విద్యార్థులు తమ తమ



అనేక రకాల ప్రాజెక్టులను కళ్ళకు కట్టినట్లుగా తమ ప్రతిభను బొమ్మల రూపంలో సైన్స్ ద్వారా పాఠశాల విద్యార్థులకు అందరికి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, 1 లక్ష్మణ మరియు ఎంఈఓ, 2 భవాని శంకర్, మరియు రాజేశ్ ,లక్ష్మీకాంత్ ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 7నెల్లలో దాదాపు 60లక్షల సీఎంఆర్ఎఫ్, నిధులు వచ్చాయి.

-అర్బన్ నియోజకవర్గ ప్రజల తరుపున సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు.


-సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన,ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.

-తాజాగా 6మందికి 5,67,094 రూపాయల చెక్కులు పంపిణీ.





అనంతపురం (కదిలించే వార్త) జనవరి 02:7నెలల కాలంలో అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి ఏం చేశారన్న కొంతమంది ఆరోపణలకు.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పరోక్షంగా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. 7నెలల్లోనే ఒక్క సీఎంఆర్ఆఫ్ కింద మాత్రమే దాదాపు60 లక్షల రూపాయలు కష్టాల్లో ఉన్నవారికి అందించామని ఆయన తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో ఇవాళ 6మంది బాధిత లబ్ధిదారులకు 5లక్షల 67 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్నవారు ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వర్తించకుండా ప్రైవేట్ ఆస్పత్రిల్లో ఖరీదైన చికిత్సలు పొందిన వారు.. సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తులు చేసుకుంటున్నారని... వారికి 60 నుంచి 70% తక్కువ కాకుండా డబ్బు వచ్చేలా చూస్తున్నామన్నారు. సీఎంఆర్ఎఫ్ విషయంలో అనంతపురం నియోజకవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపెట్టవేస్తున్నారు. అడిగిన వెంటనే గొప్ప హృదయంతో స్పందిస్తున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మహిళా నాయకురాలు వడ్డే భవాని, టిడిపి నాయకులు మోహన్, వెంకటేష్, రాంప్రసాద్, భక్తవత్సలం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బిదేవి,ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన, ఆరోగ్యశాఖ ఉద్యోగ సంఘాలు.



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 02: జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో నూతన సంవత్సరము 20 25 ప్రారంభం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లో పని చేసే కార్యాలయ సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసేటువంటి డాక్టర్సు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్, స్టాఫ్ నర్స్ లు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఆశాలు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవల్ని ఈ కొత్త సంవత్సరంలో మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు వైద్యపరంగా ఆపదలో ఉన్న సమయంలో ప్రజలకు వైద్య సేవలు అందించడం మన విధిగా భావించాలని అంతేకాక ప్రభుత్వం ఆకాంక్షల మేరకు వైద్య సేవలను అందించడం మన బాధ్యతగా భావించాలన్నారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యుగంధర్, డాక్టర్ అనుపమ జేమ్స్, డాక్టర్ నారాయణ స్వామి డాక్టర్ రవిశంకర్,మలేరియా అధికారి ఓబులు, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, ఎస్ ఓ మహమ్మద్ రఫీ,డెమో విభాగం త్యాగరాజు, గంగాధర్ కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది విజయ భాస్కర్ రెడ్డి, సురేష్,కమలాకర్ రాజు, ఎన్ హెచ్ ఎం కిషోర్ పీఎంఓ నాగన్న, ఎన్జీవో నాయకులు మాధవ, చంద్రమోహన్,, జమీల,ల్యాబ్ టెక్నీషియా అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్, వేణు,సిహెచ్ఓస్ అసోసియేషన్ మోహన్ బాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్టంలో విశ్వవిధ్యాలయాలను విధ్వంసం చేచింది నాయుడు,-రెడ్డి.

-బహుజన, పేద బిడ్డలకుఉన్నత విద్య లేకుండా బలిపీఠం ఎక్కించారు.

-రాష్ట్రంలో యూనివర్సిటీ లలో చదివిన ప్రతి ఒక్కరూ యూనివర్సిటీల పరిరక్షణ కోసం ముందుకు రావాలి.

-డా. పోతుల నాగరాజు,

ఆర్ పి ఎస్. వ్యవస్థాపకులు పిలుపు.



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 02: దేశం లోనే పేరు గాంచిన యూనివర్సిటీ లకు ప్రసిద్ధి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని యూనివర్సిటీలు, ఇది గతం 2014 నుంచి యూనివర్సిటీల భవిష్యత్తు ప్రశ్నర్థకంగా తయారు అయ్యింది. కారణం తెలియదు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తరువాత విభజన ఆంధ్రప్రదేశ్ లో ఉన్నత విద్యలో మెరుగైన అభివృద్ధి జరుగుతుంది అని ఎంతో ఆశలు పెట్టుకోని రాష్ట్ర ప్రజలు, నిరుద్యోగ యువత, ఆశలు అడియాసలు అయ్యో విదంగా పరిపాలన చేశారు. యూనివర్సిటీ లలో నియామకాలు లేక అడ్మిషన్స్ లలో గందరగోళం సృష్టించారు.

**అదే సంస్కృతిని జగన్ మెహన్ రెడ్డి, కొనసాగించి విధ్వంసంను తీవ్రతరం చేశారు.**

ఇప్పటికి అయినా మరొక సారి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు యూనివర్సిటీ లను ప్రగతి బాట పట్టించాలని, విద్య శాఖను నిర్వహిస్తున్న యువ నాయకులు లోకేష్ అయినా యూనివర్సిటీలలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధి తో కృషి చేయాలని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి, వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు విజ్ఞప్తి చేస్తున్నారు.

ముఖ్యంగా ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది వెంటనే భర్తీ చేయాలని, విద్యార్థుల అడ్మిషన్స్ లో కూడా ఏ యూనివర్సిటీ పరిధిలో ఆ యూనివర్సిటీ చెపట్టే విదంగా చర్యలు చేపట్టాలని, యూనివర్సిటీ పరిపాలనకు సంబందించిన పోస్ట్ లలో టీచింగ్ సిబ్బందిని నియమించ కుండా చర్యలు చేపట్టాలని, యూనివర్సిటీ లను రాజకీయ కార్యకలాపాలు జరగ కుండా కట్టడి చేయాలని విజ్ఞప్తి చేస్తూ, యూనివర్సిటీ ల పరిరక్షణ కోసం ప్రతి విద్యార్థి సంఘము, మాజీ విద్యార్థి నాయకులు, యూనివర్సిటీ లలో చదువు కొని వివిధ ఉద్యోగాలలో స్థిర పడిన వారు, ఇతర రంగాలలో ఉన్న వారు ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొని రావాలని, దాని కోసం శాంతియుత మార్గాల్లో ఉద్యమాలు చేపట్టాలని, పిలుపు నిస్తూ, యూనివర్సిటీ లలో పూర్వ వైభవం కోసం ప్రభుత్వం కృషి చేసే వరకు ప్రతి ఒక్కరు ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## జిల్లా కలెక్టర్ కు,జాయింట్ కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన,

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఈబిదేవి.



(కదిలించే వార్త) జనవరి 02:నూతన సంవత్సరం 20 25 సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబీదేవి మరియు కార్యాలయ సిబ్బంది,

## వ్యాలీగ్రీన్ గార్మెంట్ పరిశ్రమ మొదటి వార్షికోత్సవం.

-అంగరంగ వైభవంగా నిర్వహించిన టీం.

-ముఖ్యఅతిథిగా పెరుమాళ్ళ జీవానంద రెడ్డి,భారీ కేక్ కట్ చేసిన వ్యాలీ గ్రీన్ టీం.




పామిడి,(కదిలించే వార్త) జనవరి 02:మహిళల సంక్షేమం కోసం మహిళల అభివృద్ధి కోసం మహిళలకు చేయూతనందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మొదటి వార్షికోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పామిడి మండలం గజరాంపల్లి గ్రామం ఎన్ హెచ్ 44 హైవే నందు ఉన్నటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమలో మొదటి వార్షికోత్సవ వేడుకను వ్యాలీ గ్రీన్ గార్మెంట్ టీం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెరుమాళ్ళ జీవానంద రెడ్డి విచ్చేసి జీవానంద రెడ్డి,చేతుల మీదుగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ వ్యాలీ పరిశ్రమలో మహిళలు ఆటపాటలు చాలా ఉత్సాహంతో జరుపుకోవడంతో అంబరాన్నంటిన సంబరాలు. పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ మహిళల అభివృద్ధి కోసం వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేశారని ఇందులో ఎక్కువగా మహిళలకు అవకాశం కల్పించామన్నారు. వంటింటికే పరిమితం కాకోకుండా వారికంటూ ఉపాధి ఉండాలని ఈ పరిశ్రమ ఏర్పాటు చేశామన్నారు. చుట్టుపక్కల గ్రామాలు మరియు మండలాల నుంచి వస్తున్న మహిళలకు ఉచితంగా బస్సులు ఏర్పాటు చేశామన్నారు. ఇంకా ఎవరికైనా పరిశ్రమలో ఉద్యోగం కావాలనుకున్నవారు 9888539999 నెంబర్ని సంప్రదించాలని పెరుమాళ్ళ జీవానంద రెడ్డి తెలిపారు.




## విద్యార్థులకు మోడల్ టెస్ట్ బుక్స్ పంపిణీ.





ఆత్మకూరు, (కదిలించే వార్త) జనవరి 02:ఆత్మకూరు జిల్లా పరిషత్ హై స్కూలు, కేజీబీవీ పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం తాటిబండ్ల ప్రభాకర్ మోడల్ టెస్ట్ బుక్స్ పంపిణీ చేశారు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ,పరిటాల శ్రీరామ్ సూచనతో విద్యార్థుల కోసం ప్రభుత్వ హైస్కూల్లో మోడల్ టెస్ట్ బుక్స్ పంపిణీ చేసినట్లు తాటిబండ్ల ప్రభాకర్ పేర్కొన్నారు .తమకు ఉచితంగా మోడల్ టెస్ట్ బుక్కులు పంపిణీ చేసినందుకు విద్యార్థులు ఆయనను అభినందించారు

## తలుపూరు గ్రామ రోడ్డుకు విముక్తి.



ఆత్మకూరు(కదిలించే వార్త) జనవరి 02:రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు పరిధిలోని తలుపూరు గ్రామానికి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవతో కళ్యాణదుర్గం రోడ్డు నుంచి తలుపూరు గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేయించారు. టిడిపి అధికారంలోకి వస్తే తలుపూరు గ్రామానికి తారు రోడ్డు వేయిస్తామని ఎన్నికలు సమయంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు .

**పెండింగ్ లో ఉన్న రహదారులకు మోక్షం కల్పించండి.**

మండల పరిధిలోని పాపంపల్లికి లింకు రోడ్డు హామీ కూడా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు .అలాగే గత ప్రభుత్వ హయాంలో ఒడ్డుపల్లి మదిగుబ్బ గ్రామాల మధ్య తారు రోడ్డు నిర్మాణానికి సంకల్పించి కంకర రోడ్డు మాత్రమే వేశారని ,దానిని కూడా తారు రోడ్డుగా మార్చాలని ప్రజలు కోరుతున్నారు .మండల పరిధిలోని సిద్ధరాంపురం నుంచి కూడేరు మండలం ఎంఎం పల్లి గ్రామానికి ఉరవకొండ ఎమ్మెల్యే తారు రోడ్డు నిర్మాణం చేయించారు.ఆత్మకూరు నుంచి కూడేరు రహదారి, సింగంపల్లి నుంచి కూడేరు కు రహదారి పునర్నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు మండల ప్రజలు కోరుతున్నారు

## జిల్లా ఎస్పీ పి.జగదీష్,ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు పలు అంశాలపై ప్రజలలో అవగాహన.

అనంతపురం (కదిలించే వార్త) జనవరి 02:జిల్లా ఎస్పీ పి.జగదీష్,ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు పలు అంశాలపై ప్రజలలో అవగాహన కల్పించారు.రోడ్డు సేఫ్టీ నిబంధనలు, సైబర్ నేరాలు గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాటి దుష్పరిణామాలపై అవగాహన చేసిన పోలీసులు.నాటు సారా, అక్రమ మద్యం జోలికెళ్లరాదని... మట్కా, పేకాటలకు దూరంగా ఉండాలని సూచనలు.




## అనంతపురం జిల్లా కలెక్టర్, ఎస్పీ ని,కలసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అమిలినేని



అనంతపురం (కదిలించే వార్త) జనవరి 02: అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, ఎస్పీ జగదీష్ ని మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపిన,ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు.ఎస్సార్ కార్యాలయంలో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి శుభాకాంక్షలు తెలిపారు..

## సావిత్రీబాయి పూలేకి కేసీఆర్ ఘన నివాళి



హైదరాబాద్, జనవరి 02: సకల రంగాల్లో బహుజనులను కట్టడి చేసి.. సామాజిక సంప్రదాయ నిర్భంధాలను బద్దలుకొట్టి.. బడుగుల అభ్యున్నతి కోసం.. స్త్రీ విద్య కోసం.. తన జీవితాన్ని దార పోసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అభివర్ణించారు. చదువుల తల్లి సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమెకు కేసీఆర్ గురువారం ఘనంగా నివాళులర్పించారు. దేశ సామాజిక రంగంలో సంస్కరణల దిశగా వారందించిన సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకొన్నారు. పదేండ్ల తెలంగాణ సామజిక ప్రగతి ప్రస్థానంలో మహాత్మా పూలే దంపతుల స్ఫూర్తి ఇమిడి ఉన్నదన్నారు. మహిళా సాధికారత కోసం.. ఆడబిడ్డల విద్య కోసం.. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేసిందని వివరించారు. అదే స్ఫూర్తిని కొనసాగించడం ద్వారా పూలే దంపతులకు ఘన నివాళి అర్పించిన వారమవుతామని ఆయన స్పష్టం చేశారు. సామాజిక కృషి, స్త్రీ జాతి ఔన్నత్యం కోసం, అణచి వేయబడిన కులాల స్వేచ్ఛ కోసం మహాత్మా జ్యోతిరావు సావిత్రి బాయి పూలే దంపతుల త్యాగాలను వివరించారు. మారుతోన్న కాలానికి అనుగుణంగా, మెజార్టీ ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా మార్పు చెందడానికి, వారి హక్కులు కాపాడడానికి, త్యాగాలు చేసిన భారతీయ మహనీయుల్లో మహాత్మా పూలే దంపతులు ముందు వరుసలో ఉంటారని ఆయన పేర్కొన్నారు. సామాజిక, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక రంగాల్లో దళిత బహుజన వర్గాలను మరింత భాగస్వామ్యం చేసే దిశగా, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో గత పదేండ్లలో.. అనతికాలంలో కుదురుకున్నదని ఆయన గుర్తు చేశారు. మహాత్మా పూలే దంపతుల ఆశయాలకు అనుగుణంగా చేపట్టిన నాటి బిఆర్ఎస్ కార్యాచరణ నేడు సత్ఫలితాలను అందిస్తున్నదని వివరించారు. దళిత బహుజన వర్గాలకు పట్టుకొమ్మలైన పల్లె తెలంగాణ.. నేడు ప్రగతి పథంలో పయనిస్తూ భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేసిందన్నారు. గురుకుల విద్యతో సహా, బడుగు వర్గాల బిడ్డలను భావితరాలకు ప్రతినిధులుగా తీర్చిదిద్దాలనే దార్శనికతతో, విద్యా రంగంలో బీఆర్ఎస్ ప్రభుత్వం వేసిన పునాదిలో సావిత్రీ బాయి పూలే దంపతుల ఆశయాలు ఇమిడి ఉన్నాయన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ప్రపంచ స్థాయి నాణ్యమైన విద్యను అందుబాటులోకి తేవడానికి ప్రత్యేక గురుకులాలను ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలను స్థాపించమని కేసీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మహిళా సాధికారత కోసం నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ సబ్బండ వర్గాలలో నిత్య చైతన్యాన్ని నింపడం ద్వారా మాత్రమే సావిత్రీబాయి పూలే వంటి మహనీయులకు మనమందించే ఘన నివాళి అని కేసీఆర్ తెలిపారు.

## బీఎల్ఎన్‌రెడ్డి బాటలోనే ఐఏఎస్ అరవింద్.. ఈడీకి లేఖ



హైదరాబాద్, జనవరి 2: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో విచారణకు రావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారు అరవింద్ కుమార్‌కు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రేపు (జనవరి 3) ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను (%ఞూూ ాటటఱఎవతీ ాతీజఅఅస ఖబఝఱతీ%) ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే విచారణకు సంబంధించి ఈడీకి ఐఏఎస్ అధికారి తాజాగా లేఖ రాశారు. రేపు విచారణకు హాజరుకాలేనని లేఖలో అరవింద్ కుమార్ పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం ఇవ్వాలని ఐఏఎస్ అధికారి కోరారు. మరి అరవింద్ కుమార్ లేఖపై ఈడీ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ఇదే కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు ఆయన డుమ్మా కొట్టారు. ఫార్ములా ఈ రేస్ కేసును దర్యాప్తు జరుపుతున్న జాయింట్ డైరెక్టర్‌కు బీఎల్ఎన్ రెడ్డి మెయిల్ చేశారు. విచారణకు రావడానికి తనకు మరింత సమయం కావాలని ఆయన కోరారు. బీఎల్ఎన్ రెడ్డి మెయిల్‌కు ఈడీ అధికారులు సానుకూలంగా స్పందించారు. తిరిగి ఎప్పుడు విచారణకు రావాలో తెలుపుతామని బీఎల్ఎన్ రెడ్డికి ఈడీ అధికారులు చెప్పారు. మరోవైపు ఈనెల 7న హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కూడా ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు డుమ్మా కొట్టిన నేపథ్యంలో మరి కేటీఆర్ కూడా విచారణకు హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్‌గా మారింది.

**నాట్ టు అరెస్ట్.. పుష్ప నిర్మాతలకు హైకోర్టులో ఊరట**

కాగా.. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో అవకతవకలు జరిగాయని.. భారీగా నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించిన ఏసీబీ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని చేర్చుతూ ఏసీబీ కేసు ఫైల్ చేసింది. ఏసీబీ కేసు నమోదు చేయడంపై కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కేసును కొట్టివేయాల్సిందిగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానంలో కేటీఆర్‌కు ఊరట లభించింది. మొదటి రెండు సార్లు జరిగిన విచారణలో గత ఏడాది డిసెంబర్ 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. తాజాగా డిసెంబర్ 31న జరిగిన విచారణలో కేటీఆర్‌ను ఎలాంటి అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులను ఆదేశిస్తూ.. తీర్పును రిజర్వ్ చేసింది హైకోర్టు. అలాగే ఏసీబీ కేసుపై కేటీఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నూతన సంవత్సరం మొదటి రోజు ఈ కేసుపై మాట్లాడిన ఆయన న్యాయస్థానాలపై తనకు నమ్మకం ఉందని అన్నారు. న్యాయస్థాన తీర్పుపై తాను కూడా వెయిట్ చేస్తున్నట్లు తెలిపారు. ఏసీబీ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయాలని రేవంత్ సర్కార్ పట్టుబట్టి కూర్చుందంటూ మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.

## గో రక్షక్ దల్ సభ్యులు దాడి.. ఆస్పత్రి పాలైన డ్రైవర్..



మేడ్చల్: ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గో రక్షక్ దల్ సభ్యులు ఓ డ్రైవర్‌పై దాడి చేయడంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఘట్కేసర్ టౌన్ బైపాస్ రోడ్డులో డీసీఎం వాహనంలో ఆవులను తరలిస్తున్నట్లు గో రక్షక్ దల్ సభ్యులకు సమాచారం అందింది. దీంతో వెంటనే బయలుదేరిన వారు వాహనాన్ని నిలిపివేసే ప్రయత్నం చేశారు. అయితే బహదూర్‌పూర్ ప్రాంతానికి చెందిన డీసీఎం డ్రైవర్ మహమ్మద్ ఉమర్ కురేషి ఆపకుండా వెళ్లిపోయాడు. డ్రైవర్ కురేషి వెంటపడిన గో రక్షక్ దల్ సభ్యులు చివరికి డీసీఎం వాహనాన్ని అడ్డగించారు. అనంతరం డ్రైవర్‌పై తీవ్రంగా దాడి చేశారు. దాడిలో కురేషి తీవ్రంగా గాయపడగా.. స్థానికులు అతన్ని ఘట్కేసర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే దాడి ఘటన సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడు వినయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. అయితే డ్రైవర్ కురేషిపై దాడి చేయడంతో ఎమ్మెల్సీ రహమత్ బేగ్, ఎంఐఎం కార్యకర్తలు, నాయకులు పెద్దఎత్తున ఘట్కేసర్ పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. బీజేపీ నేతలు ఏనుగు సుదర్శన్ రెడ్డి సహా ఇతర కార్యకర్తలు, నాయకులు సైతం పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. దీంతో అక్కడంతా గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అయితే పరిస్థితిని సమీక్షించేందుకు ఏసీపీలు చక్రపాణి, శ్రీకాంత్ గౌడ్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ఇరువర్గాలతో మాట్లాడే ప్రయత్నం చేశారు.

# 'స్పెషల్ శానిటేషన్' అంతంతే!

**ఆసుపత్రి వెనకాల పెరిగిన పిచ్చిమొక్కలు**

**ఆసుపత్రి ఎదుట పరిశుభ్రత.. వెనకాల అపరిశుభ్రత**

**కేశంపేట పీహెచ్‌సీలో దుస్థితి..**



కేశంపేట, జనవరి 1: స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ అంటే ఇలాగే ఉంటుందా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో చెత్తా చెదారం తొలగించారు. అయితే, ముందు శానిటేషన్ చేపట్టి వెనకాల విస్మరించారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. జిల్లాలో గురుకుల విద్యార్థులు విషజ్వరాలకు గురౌతున్న తరుణంలో కలెక్టర్ నారాయణరెడ్డి నవంబరు 21 నుంచి ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉప ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ వసతి గృహాల్లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో పంచాయతీ అధికారులు వారం రోజుల పాటు డ్రైవ్ నిర్వహించారు. ఈ క్రమంలో కేశంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సానిటేషన్ డ్రైవ్ చేపట్టి చెత్తా చెదారం, కలుపు మొక్కలు తొలిగించి శుభ్రం చేశారు. అయితే, ఆసుపత్రి ముందు ప్రాంతం శుభ్రంగా దర్శనమిస్తుండగా.. వెనకాల మాత్రం అపరిశుభ్రంగానే ఉంది. ఆ ప్రాంతంలో పిచ్చిమొక్కలతో పాటు వివిధ రకాల మొక్కలు మొలిచాయి. దాంతో పాములు, ఎలుకలు తిరుగుతున్నాయని, ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన వారు చెబుతున్నారు. అంతేకాకుండా కీటకాల బెదడ ఎక్కువయ్యిందని చెబుతున్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### ఆసుపత్రి వెనకాల శుభ్రం చేయాలి

మండలాధికారుల స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టి చెత్తా చెదారం తొలిగించారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ, ఆసుపత్రి వెనకాల పిచ్చిమొక్కలు మొలిచాయి. దాం తో అక్కడ పాములు, ఎలుకలు తిరుగుతున్నాయి. దాంతో ఆస్పత్రి సిబ్బంది, చికిత్స నిమిత్తం వచ్చేవారు భపడుతున్నారు. అధికారులు స్పందించి పిచ్చిమొక్కలు తొలగించాలి.

**- సురేష్ మాదిగ, కోనాయపల్లి**

### మాదృష్టికి రాలేదు

కల్టెకర్ ఆదేశాల మేరకు ఆసుపత్రి ఆవరణలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టి చెత్తాచెదారం, కలుపు మొక్కలు తొలగించాం. ఆసుపత్రి వెనకాల పిచ్చిమొక్కలు పెరిగిన విషయం మా దృష్టికి రాలేదు. పంచాయతీ కార్యదర్శులు ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో బిజీగా ఉన్నారు. వారం రోజుల్లో ఆసుపత్రిలో సానిటేషన్ చేపడతాం.

# డయాబెటిస్ ఉన్నవారికి కాకరకాయలు చేసే మేలు అంతా ఇంతా కాదు..!



కాకరకాయలు అంటే సహజంగానే చాలా మందికి ఇష్టం ఉండవు. వీటిని తినేందుకు అందరూ అయిష్టతను ప్రదర్శిస్తుంటారు. కాకరకాయలతో మనం తరచూ పలు రకాల వంటలను చేస్తుంటాం. వేపుడు, టమాటాలతో కలిపి వండుకోవడ లేదా పులుసు పెట్టుకోవడం చేస్తుంటాం. అయితే వాస్తవానికి డయాబెటిస్ ఉన్నవారికి కాకరకాయ చేసే మేలు అంతా ఇంతా కాదు. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు. షుగర్ ఉన్నవారు కచ్చితంగా రోజూ కాకరకాయలను తినాల్సి ఉంటుంది. అయితే వీటిని తినడం ఇష్టం లేకపోతే కనీసం జ్యూస్ రూపంలో అయినా తాగాలి. దీంతో అనేక లాభాలను పొందవచ్చని వైద్యులు చెబుతున్నారు. కాకరకాయ డయాబెటిస్‌ను అదుపు చేయడంలో అద్భుతంగా పనిచేస్తుందని వారు అంటున్నారు.

### షుగర్ లెవల్స్ తగ్గుతాయి..

కాకరకాయల్లో చరాంతిన్ అనే సహజసిద్ధమైన స్టెరాయిడ్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. కాకరకాయల్లో ఓలినాలిక్ యాసిడ్ గ్లూకోసైట్స్ రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. క్లోమగ్రంథి ఇన్సులిన్‌ను సరిగ్గా ఉత్పత్తి చేసేలా చేస్తాయి. దీని వల్ల రక్తంలో ఉన్న షుగర్ లెవల్స్ తగ్గుతాయి. కనుక కాకరకాయలను ఆహారంలో భాగం చేసుకోవాలి. డయాబెటిస్ ఉన్నవారు తప్పనిసరిగా రోజూ వీటిని తింటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. కాకరకాయ జ్యూస్‌ను రోజూ 30 ఎంఎల్ మోతాదులో తాగినా చాలు షుగర్ లెవల్స్‌ను అదుపు చేయవచ్చని వైద్యులు చెబుతున్నారు. రక్తంలో ఉన్న అధిక చక్కెర స్థాయిలను మాత్రమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలోనూ కాకరకాయలు అద్భుతంగా పనిచేస్తాయి.

### అధిక కొలెస్ట్రాల్‌కు..

అధిక కొలెస్ట్రాల్ సమస్యతో బాధపడుతున్న వారు రోజూ కాకరకాయను తింటుంటే ఫలితం ఉంటుంది. శరీరంలో ఉండే ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్) తగ్గిపోతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా కాపాడుకోవచ్చు. కాకరకాయల్లో అనేక రకాల బి కాంప్లెక్స్ విటమిన్లు కూడా ఉంటాయి. ఈ విటమిన్ల లోపంతో బాధపడుతున్నవారు రోజూ కాకరకాయ జ్యూస్‌ను తాగితే ఫలితం ఉంటుంది. ఈ జ్యూస్‌ను తాగడం వల్ల కిడ్నీలు క్లీన్ అవుతాయి. కిడ్నీల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. దీని వల్ల కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే కిడ్నీల్లో ఉండే స్టోన్స్ కరిగిపోతాయి. మూత్రాశయ ఇన్ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు.

### లివర్ సమస్యలకు..

లివర్ సమస్యలు ఉన్నవారు రోజూ కాకరకాయను తినడం లేదా దాని జ్యూస్‌ను తాగడం చేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని వైద్యులు చెబుతున్నారు. దీని వల్ల లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ముఖ్యంగా లివర్‌లో ఉండే కొవ్వు కరుగుతుంది. కాకరకాయ జ్యూస్‌ను సేవించడం వల్ల జీర్ణ వ్యవస్థ క్లీన్ అయి పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం వంటి సమస్యలు ఉండవు. అందువల్ల

# బీఎల్ఎన్‌రెడ్డి బాటలోనే ఐఏఎస్ అరవింద్..

హైదరాబాద్, జనవరి 2: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో విచారణకు రావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారు అరవింద్ కుమార్‌కు ఈడీ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రేపు (జనవరి 3) ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ) ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే విచారణకు సంబంధించి ఈడీకి ఐఏఎస్ అధికారి తాజాగా లేఖ రాశారు. రేపు విచారణకు హాజరుకాలేనని లేఖలో అరవింద్ కుమార్ పేర్కొన్నారు. విచారణకు హాజరయ్యేందుకు కొంత సమయం ఇవ్వాలని ఐఏఎస్ అధికారి కోరారు. మరి అరవింద్ కుమార్ లేఖపై ఈడీ ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి. మరోవైపు ఇదే కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఈడీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే ఈడీ విచారణకు ఆయన దుమ్మా కొట్టారు. ఫార్ములా ఈ రేస్ కేసును దర్యాప్తు జరుపుతున్న జాయింట్ డైరెక్టర్‌కు బీఎల్ఎన్ రెడ్డి మెయిల్ చేశారు. విచారణకు రావడానికి తనకు మరింత సమయం కావాలని ఆయన కోరారు. బీఎల్ఎన్ రెడ్డి మెయిల్‌కు ఈడీ అధికారులు సానుకూలంగా స్పందించారు. తిరిగి ఎప్పుడు విచారణకు రావాలో తెలుపుతామని బీఎల్ఎన్ రెడ్డికి ఈడీ అధికారులు చెప్పారు. మరోవైపు ఈనెల 7న హాజరుకావాల్సిందిగా మాజీ మంత్రి కేటీఆర్‌కు కూడా ఈడీ అధికారులు నోటీసులు జారీ చేశారు. అయితే బీఎల్ఎన్ రెడ్డి, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు దుమ్మా కొట్టిన నేపథ్యంలో మరి కేటీఆర్ కూడా విచారణకు హాజరవుతారా లేదా అనేది సస్పెన్స్‌గా మారింది.



కాగా.. ఫార్ములా ఈ రేసింగ్ కేసులో అవకతవకలు జరిగాయని.. భారీగా నిధుల మళ్లింపు జరిగిందని నిర్ధారించిన ఏసీబీ ముగ్గురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని చేర్చుతూ ఏసీబీ కేసు ఫైల్ చేసింది. ఏసీబీ కేసు నమోదు చేయడంపై కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ కేసును కొట్టివేయాల్సిందిగా హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేయగా.. న్యాయస్థానంలో కేటీఆర్‌కు ఊరట లభించింది. మొదటి రెండు సార్లు జరిగిన విచారణలో గత ఏడాది డిసెంబర్ 31 వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. తాజాగా డిసెంబర్ 31న జరిగిన విచారణలో కేటీఆర్‌ను ఎలాంటి అరెస్ట్ చేయవద్దంటూ పోలీసులను ఆదేశిస్తూ.. తీర్పును రిజర్వ్ చేసింది హైకోర్టు. అలాగే ఏసీబీ కేసుపై కేటీఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. నూతన సంవత్సరం మొదటి రోజు ఈ కేసుపై మాట్లాడిన ఆయన న్యాయస్థానాలపై తనకు నమ్మకం ఉందని అన్నారు. న్యాయస్థాన తీర్పుపై తాను కూడా వెయిట్ చేస్తున్నట్లు తెలిపారు. ఏసీబీ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయాలని రేవంత్ సర్కార్ పట్టుబట్టి కూర్చుందంటూ మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.

**నాట్ టు అరెస్ట్.. పుష్ప నిర్మాతలకు హైకోర్టులో ఊరట**

# తెలంగాణను వణికిస్తున్న పులులు

హైదరాబాద్, డిసెంబర్ 27: తెలంగాణ రాష్ట్రాన్ని పులులు వణికిస్తున్నాయి. ఎప్పుడు ఎక్కడి నుంచి పులులు దాడి చేస్తాయో తెలియక ప్రజలు భయంతో అల్లాడిపోతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇంటి నుంచి కాలు బయటకు పెట్టాలంటేనే వెనక్కి జంకుతున్నారు. తాజాగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం శివారులో పులి సంచారం తీవ్ర కలకలం రేపింది. మిర్చి పంట పొలంలో పులి అడుగులు గుర్తించిన రైతులు, కూలీలు తమ పనులను ఆపేసి భయంతో ఇళ్లకు పరుగులు తీశారు. వెంటనే గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. పులి సంచారంపై అటవీ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ వారు స్పందించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. తక్షణమే ఫారెస్ట్ అధికారులు గ్రామానికి వచ్చి పులి పాదముద్రలు సేకరించి.. పులినా కాదా నిర్ధారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. రుద్రం గూడెం శివారులో ఈరోజు ఉదయం పులి కదలికలను రైతులు గుర్తించారు. మిర్చి తోటలో పులి పాదముద్రలను చూసిన వ్యవసాయ కూలీలు భయంతో అక్కడ నుంచి బయటకు పరుగులు తీశారు. పులి గుర్తులతో పాటు పులి గాండ్రింపు శబ్దాలు కూడా విన్నామని స్థానిక రైతులు, కూలీలు చెబుతున్నారు. పులి సంచారంతో మిర్చిని ఏరేందుకు వచ్చిన రైతులంతా పరుగులు పెట్టారు. గత రెండు వారాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పులి సంచారం కొనసాగుతోంది. గోదావరిని దాటి వచ్చి తడ్వాయి మండలం వెంకటాపురంలో పులి సంచారం కలకలం రేపుతోంది. పులిని



పట్టుకునేందుకు ట్రాక్ చేస్తున్నామని అటవీ శాఖ అధికారులు చెబుతున్నపటికీ పులి వారికి చిక్కని పరిస్థితి నిద్ర లేచీ లేవగానే టీ కావాలని అరిచాడు.. అటువైపు నుంచి వచ్చిన రియాక్షన్‌తో ఖంగుతిన్నాడు.. అయితే ఇక్కడ సంచరించిన పులి రుద్రగూడెంలో సంచరించిన పులి ఒక్కటేనా అనేది తెలియాల్సి ఉంది. అటవీ అధికారులకు రైతులు సమాచారం ఇవ్వగా మరికాసేపట్లో వారు అక్కడకు చేరుకునే అవకాశం ఉంది. అయితే ఆ పాదముద్రలు పులివా లేక మరేదైనా జంతువుదా అనే విషయాన్ని అటవీ శాఖ అధికారులు తేల్చాల్సి ఉంది. రుద్రగూడెం గ్రామం అటవీ ప్రాంతానికి దగ్గరైనప్పటికీ అన్నీ కూడా మిర్చి తోటలు, పత్తి వ్యవసాయం చేసే పంట పొలాలు కాబట్టి ఈ ప్రాంతానికి పులి వచ్చే సూచనలు తక్కువగా ఉంటుంది.. ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులు నిర్ధారణ చేశాకే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే పెద్ద పెద్ద అడుగులు, పులి గాండ్రిపులు వినిపిస్తున్నాయని రైతులు తీవ్ర భయాందళన వ్యక్తం చేస్తున్నారు.

# త్వరలో భారత్ మార్కెట్లోకి హ్యుండాయ్ క్రెటా ఈవీ..
# సింగిల్ చార్జింగ్‌తో 473 కి.మీ ప్రయాణం..!



దక్షిణ కొరియా ఆటోమొబైల్ మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా త్వరలో తన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ క్రెటా ఈవీ కారును ఆవిష్కరించనున్నది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో-2025లో దీన్ని ప్రదర్శించే అవకాశాలు ఉన్నాయి. హ్యుండాయ్ నుంచి భారత్ మార్కెట్లోకి వస్తున్న మూడో ఎలక్ట్రిక్ వెహికల్ ఇది. మార్కెట్ నుంచి ఉపసంహరించిన కోనా ఎలక్ట్రిక్ స్థానంలో క్రెటా ఈవీ వస్తోంది. మార్కెట్లో ఇప్పటికే ఉన్న ఐయానిక్ 5 5)తోపాటు టాటా మోటార్స్ ఎలక్ట్రిక్ కార్లకు హ్యుండాయ్ క్రెటా ఈవీ గట్టి సవాల్ విసురుతుందని భావిస్తున్నారు. హ్యుండాయ్ క్రెటా -2024 (2024 మాదిరిగానే హ్యుండాయ్ క్రెటా ఎలక్ట్రిక్ వస్తోంది. ఎలక్ట్రిక్ వర్షన్ కారు కోసం కొన్ని కీలక మార్పులు చేశారు. ఫ్రంట్‌లో బ్లాంక్డ్ ఔట్ గ్రిల్లె విత్ ఏ సెంటర్ మౌంటెడ్ చార్జింగ్ పోర్ట్, రేర్‌లో రీడిజైన్డ్ బంపర్, టెయిల్ లైట్స్, న్యూ 17- అంగుళాల ఏరో అల్లాయ్ వీల్స్ ఉంటాయని భావిస్తున్నారు. క్యాబిన్‌లో ఇన్ఫోటైన్ మెంట్ అండ్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ కోసం డ్యుయల్ స్క్రీన్ సెటప్, ఇంటర్నల్ కంబుస్టన్ ఇంజిన్ (ఐసీఈ) కౌంటర్ పార్ట్, ఐయానిక్ 5 లో మాదిరిగా న్యూ స్టీరింగ్ వీల్ డిజైన్, లెథరెట్టే డాష్ బోర్డ్, వైర్ లెస్ ఆపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో కనెక్టివిటీ, ఎలక్ట్రిక్ పనోరమిక్ సన్ రూఫ్, సేఫ్టీ కోసం లెవల్ 2 అడాస్ ఫీచర్లు ఉంటాయి. హ్యుండాయ్ క్రెటా ఈవీ రెండు బ్యాటరీ ప్యాక్ లతో వస్తున్నది. 51.4 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ గల ఇంజిన్ సింగిల్ చార్జింగ్ చేస్తే 473 కి.మీ, 42 కిలోవాట్ల బ్యాటరీ చార్జింగ్ చేస్తే 390 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. డీసీ ఫాస్ట్ చార్జింగ్ సాయంతో కేవలం 58 నిమిషాల్లో 10-80 శాతం చార్జింగ్ అవుతుంది. 11కిలోవాట్ల స్మార్ట్ కనెక్టెడ్ వాల్ బాక్స్ చార్జర్ సాయంతో చార్జింగ్‌కు నాలుగు గంటల సమయం పడుతుంది. 7.9 సెకన్లలో గంటకు 100 కి.మీ దూరం దూసుకెళ్తుంది. ఎకో, నార్మల్ స్పోర్ట్స్ డ్రైవింగ్ మోడ్‌ల్లో క్రెటా ఈవీ లభిస్తుంది. హ్యుండాయ్ క్రెటా ఈవీ కారు ధర రూ.20-30 లక్షల మధ్య ఉంటుందని భావిస్తున్నారు. ఎంజీ జడ్ఎస్ ఈవీ, టాటా కర్వ్ ఈవీ, మారుతి సుజుకి ఈ-విటారా, బీవైడీ అట్టో3 మోడల్ కార్లకు గట్టి పోటీనిస్తుంది.

# రోజుకు ఎన్ని కప్పుల కాఫీ తాగితే మంచిది..?

రోజూ ఉదయం నిద్ర లేవగానే చాలా మంది కాఫీ లేదా టీ సేవిస్తుంటారు. అయితే కాఫీ ప్రేమికులు ప్రత్యేకంగా ఉంటారు. ఉదయం నిద్ర లేచాక వెంటనే గొంతులో కాఫీ పడకపోతే కొందరికి తృప్తిగా అనిపించదు. అలాంటి వారికి కాఫీ తాగకపోతే రోజు ప్రారంభం కాదు. చల్లని వాతావరణంలో వేడి వేడి కాఫీ తాగుతుంటే వచ్చే మజాయే వేరు. ఈ క్రమంలోనే కొందరు స్ట్రాంగ్ కాఫీ తాగుతారు. కొందరు చక్కెర ఎక్కువ వేసి తాగుతారు. అయితే డాక్టర్లు చెబుతున్న ప్రకారం కాఫీని రోజూ పరిమిత మోతాదులో తాగితే ఆరోగ్యకరమైన ప్రయోజనాలే కలుగుతాయట. రోజూ కాఫీని తాగడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని, మన శరీరానికి పలు లాభాలు కలుగుతాయని అంటున్నారు.

### గుండె ఆరోగ్యానికి..

కాఫీలో కెఫీన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది హృదయ సంబంధిత సమస్యలకు ఔషధంగా పనిచేస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుంది. కాఫీలో పలు పోషకాలు కూడా ఉంటాయి. మెగ్నిషియం, పొటాషియం, విటమిన్ ఇ తదితర పోషకాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా కాఫీలో ఉంటాయి. కాఫీలో ఉండే విటమిన్ ఇ యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది గుండె సంబంధ వ్యాధులు రాకుండా చూస్తుంది. అలాగే పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకుంటుంది. దీంతోపాటు గుండె సమస్యలు రాకుండా చూస్తుంది. కాఫీని రోజూ మోతాదులో తీసుకుంటేనే ఈ లాభాలను పొందగలుగుతారు. అయితే అధ్యయనాలు చెబుతున్న ప్రకారం కాఫీని తాగడం వల్ల ఆందోళన, కంగారు వంటి సమస్యలు కూడా తగ్గుతాయట. ఈ మేరకు ఫరీదాబాద్‌లోని ఏషియన్ హాస్పిటల్ హెడ్ డైటిషియన్ కోమల్ మాలిక్ చెప్పారు.

### ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..



కాఫీని తాగడం వల్ల మన మూడ్ కూడా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. డిప్రెషన్ లేదా మానసిక సమస్యలతో బాధపడుతున్నవారు కాఫీ తాగితే ఆయా సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని అంటున్నారు. కాఫీని తాగడం వల్ల మైండ్ రిలాక్స్ అయి మూడ్ మారుతుంది. అలాగే కాఫీలో ఉండే పాలిఫినాల్స్ శరీరంలో వాపులను తగ్గిస్తాయి. ఇక బరువు తగ్గాలనుకునేవారు కూడా కాఫీని తమ దినచర్యలో భాగం చేసుకోవాలి. ఇక కాఫీని అసలు రోజుకు ఎన్ని కప్పుల వరకు తాగితే మంచిది..? అన్న విషయానికి వస్తే.. వైద్యులు చెబుతున్న ప్రకారం రోజుకు 2 నుంచి 3 కప్పుల వరకు కాఫీని సేవించవచ్చు. అంతకు మించితే మాత్రం ఆరోగ్యకరమైన ప్రయోజనాలు కలగకపోగా సమస్యలు వచ్చే అవకాశాలు ఉంటాయని అంటున్నారు. కనుక కాఫీని రోజూ నిర్దేశించిన మోతాదులోనే తాగాల్సి ఉంటుంది.

### కెఫీన్ అధికమైతే..?

ఇక కప్పు కాఫీ తాగితే సుమారుగా 100 మిల్లీగ్రాముల మేర కెఫీన్ లభిస్తుంది. మన శరీరానికి రోజుకు 400 మిల్లీగ్రాముల వరకు కెఫీన్ తీసుకోవచ్చు. అంటే సుమారుగా 4 కప్పులు అన్నమాట. కనుక 3 కప్పుల కన్నా మించి కాఫీని సేవించకూడదు. దీంతో శరీరంలో కెఫీన్ పరిమాణం పెరిగిపోతుంది. ఇది ఉండాల్సిన మోతాదులో ఉంటే ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కానీ అధికంగా ఉంటే మాత్రం ఆరోగ్య సమస్యలను తెచ్చి పెడుతుంది. కనుక కాఫీని రోజుకు 2 లేదా 3 కప్పులకు మించి తాగకూడదు. కాఫీని తాగేవారు అందులో చక్కెర కలపకుండా తాగితే మంచిది. బ్లాక్ కాఫీ తాగితే మధుమేహం ఉన్నవారికి మేలు చేస్తుంది. దీంతో షుగర్ లెవల్స్‌ను అదుపు చేయవచ్చు. అలాగే కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది. ఇలా కాఫీని తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# మా పార్టీ సేవ చేయడానికే కానీ

## సంపాదించడానికి కాదు.. రాంచరణ్ గేమ్ ఛేంజర్ ట్రైలర్




గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్ పోషిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్ (%+ఖఎవ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. ఈ మూవీని 2025 జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. కడుపునిండా వంద ముద్దలు తిన్న ఏనుగు ఒక ముద్ద వదిలిపెడితే పెద్దగా దానికొచ్చే నష్టమేం లేదు. కానీ అది లక్ష చీమలకు ఆహారం నేను మిమల్ని అడిగేది కూడా కేవలం ఆ ఒక్క ముద్ద మాత్రమే.. అంటూ మొదలైంది ట్రైలర్. మా పార్టీ సేవ చేయడానికే కానీ సంపాదించడానికి కాదంటూ సాగుతున్న డైలాగ్స్ అందరినీ ఆలోచింపజేసేలా సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. శంకర్ ఓ వైపు రాంచరణ్ అభిమానులకు కావాల్సిన ఎలిమెంట్స్ మిస్సవకుండా చూసుకుంటూనే.. మరోవైపు పొలిటికల్ టచ్ ఇస్తూ కట్ చేసిన ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. రాంచరణ్ మల్టీ షేడ్స్‌లో కనిపిస్తూ అభిమానులకు ఫుల్‌మీల్స్ అందించబోతున్నట్టు ట్రైలర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# ఫ్యాన్స్‌కు పూనకాలే..

## బాలకృష్ణ డాకు మహారాజ్

## దబిడి దిబిడి సాంగ్ వచ్చేసింది



నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్ ఎన్‌బీకే 109 తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాబీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. ఇందులో భాగంగా ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం డాకు మహారాజ్ థర్డ్ సింగిల్ దబిడి దిబిడి సాంగ్ లాంచ్ చేశారు. అన్‌స్టాపబుల్ మాస్ బ్లాస్ట్ సాంగ్‌లో బాలకృష్ణ, ఊర్వశి రౌటేలా కాంబోలో సాగే స్టైలిష్ మాస్ డ్యాన్స్ అభిమానులకు పూనకాలు తెప్పించడం ఖాయమని విజువల్స్ చెప్పకనే చెబుతున్నాయి. కాసర్ల శ్యామ్ రాసిన ఈ పాటను థమన్, వాగ్దేవి పాడారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశాడు. ఈ చిత్రంలో బాబీ డియోల్ విలన్‌గా నటిస్తుండగా..శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ , సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో జనవరి 4న రిలీజ్ ఈవెంట్ నిర్వహించనున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన హై ఎనర్జిటిక్ నెట్టింట వైరల్ అవుతోంది. దబిడి దిబిడి సాంగ్ పై

# ఆల్‌టైమ్ రికార్డ్ బ్రేక్ చేసిన బచ్చా బ్యాటర్..

## ఏం కొట్టాడు రా బాబు..




రికార్డులు ఉన్నవి బ్రేక్ చేయడానికేనని కొందరు ఆటగాళ్లు నిరూపిస్తుంటారు. చెక్కు చెదరకుండా ఉన్న అరుదైన రికార్డులకు అద్భుతమైన ఆటతీరుతో పాతర పెడుతుంటారు. స్టన్నింగ్ బ్యాటింగ్, బౌలింగ్‌తో అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తుంటారు. దీంతో అన్‌బ్రేకబుల్‌గా అనిపించే ఫీట్లు కూడా వాళ్ల ధైర్యం, సాహసం, ప్రతిభ ముందు బ్రేక్ అయిపోతాయి. మరోసారి ఇదే జరిగింది. భారత డొమెస్టిక్ క్రికెట్‌లో సంచలనం నమోదైంది. ఓ 17 ఏళ్ల కుర్రాడు ఆల్‌టైమ్ రికార్డ్ క్రియేట్ చేశాడు. ఏకంగా టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ రికార్డును తుడిచి పెట్టేశాడు. ఎవరా కుర్రాడు? అతడు బద్దలుకొట్టిన రికార్డు ఏంటి? అనేది ఇప్పుడు చూద్దాం..

ఆకాశమే హద్దుగా..

విజయ్ హజారే ట్రోఫీ ముంబై-నాగాలాండ్ మధ్య జరిగిన మ్యాచ్‌లో సంచలనం నమోదైంది. 17 ఏళ్ల ముంబై ఓపెనర్ ఆయుష్ మాత్రే ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. 117 బంతుల్లోనే ఏకంగా 181 పరుగులు చేశాడు. ఇందులో 15 బౌండరీలతో పాటు 11 భారీ సిక్సులు ఉన్నాయి. 154 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన మాత్రే.. వచ్చిన బాల్‌ను వచ్చినట్లు బౌండరీకి తరలించాడు. ఫోర్లు, సిక్సుల ద్వారానే అతడు 126 పరుగులు రాబట్టుకోవడం విశేషం. దీన్ని బట్టే అతడి హిట్టింగ్ ఏ రేంజ్‌లో సాగిందో అర్థం చేసుకోవచ్చు.

జైస్వాల్‌ను దాటేశాడు!

భారీ ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన ఆయుష్ మాత్రే.. భారత ఓపెనర్ యశస్వి జైస్వాల్ రికార్డును బ్రేక్ చేశాడు. లిస్ట్-ఏ క్రికెట్‌లో 150 ప్లస్ స్కోర్ చేసిన యంగ్ బ్యాటర్‌గా అతడు హిస్టరీ క్రియేట్ చేశాడు. 17 ఏళ్ల 168 రోజుల వయసులో ఆయుష్ తాజా ఇన్నింగ్స్ ఆడాడు. అదే జైస్వాల్ 17 ఏళ్ల 291 రోజుల వయసులో 150కి పైగా స్కోర్ చేశాడు. అతడు కూడా ముంబై తరఫున ఆడుతూనే అరుదైన ఫీట్ నెలకొల్పడం విశేషం. 2019లో ఝార?ండ్‌తో మ్యాచ్‌లో ఈ రికార్డును క్రియేట్ చేశాడు జైస్వాల్. తాజాగా నాగాలాండ్‌తో మ్యాచ్‌లో 181 పరుగులతో ఆ అతడ్ని అధిగమించాడు ఆయుష్. కాగా, ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై 50 ఓవర్లలో 7 వికెట్లకు 403 రన్స్ చేసింది. ఆ తర్వాత ఛేజింగ్‌కు దిగిన నాగాలాండ్ ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 214 పరుగులు మాత్రమే చేయగలిగింది.

# ఇది పతనమే.. శంకర్‌పై అనురాగ్ అసహనం

బాలీవుడ్ దిగ్గజ దర్శకుడు, రాంగోపాల్ వర్మ ప్రియ శిష్యుడు అనురాగ్ సౌతిండియన్ స్టార్ డైరెక్టర్ శంకర్ తీరుపై అసహనం వ్యక్తం చేశాడు. ఇటీవల అమెరికా డల్లాస్‌లో జరిగిన 'గేమ్ చేంజర్' ఈవెంట్‌లో దర్శకుడు శంకర్ చేసిన కామెంట్స్‌పై ఆయన నిరాశ చెందాడు. తాజాగా జరిగిన ఓ ఈవెంట్‌లో ఆయన మాట్లాడుతూ.. సినిమా స్టాండర్డ్స్ పడిపోవడంపై తీవ్ర




అసంతృప్తిని వ్యక్తం చేశాడు. ఇంతకీ ఏం జరిగిందంటే.. సినిమా టైమింగ్‌లు కొన్ని రోజుల క్రితం అమెరికా డల్లాస్‌లో జరిగిన 'గేమ్ చేంజర్' మూవీ ఈవెంట్‌లో డైరెక్టర్ శంకర్ మాట్లాడుతూ.. అడియన్స్ రీల్స్ ట్రెండుకు అలవాటు పడ్డారని, కాబట్టి తక్కువ నిడివిలో విషయం తెలుసుకోవాలను కుంటున్నారని, తాను 'గేమ్ చేంజర్' సినిమాను అలాంటి వారిని దృష్టి లో పెట్టుకుని తీశానన్నారు. ఈ వ్యాఖ్యలను డైరెక్టర్ తీవ్రంగా తప్పుబట్టాడు. ఆయన మాట్లాడుతూ.. దర్శకుల తీరు ఇప్పుడు మారిపోయిందని, అందుకే మంచి సినిమాలు రావట్లేదని కశ్యప్ అన్నాడు. అలాగే.. "దర్శకుడు శంకర్ వ్యాఖ్యల్లోని అర్థం నాకు తెలియదు. సినిమా విడుదలైతే ఆయన అలా ఎందుకు మాట్లాడారో పూర్తిగా అర్థం కావచ్చు. చాలామంది ఫిలిం మేకర్స్ ఇప్పుడు ఇలాగే మాట్లాడుతున్నారు. కొన్ని రీల్స్‌ను కలిపి సినిమా చేశామని, ప్రేక్షకులు ఇప్పుడు అదే కోరుకుంటున్నారని చెబుతున్నారు. కొత్త తరహా కథలతో వినూత్నమైన సినిమాలను దర్శకులు తెరకెక్కించేవారు. ఇప్పుడు అలా ఉండటం లేదు. ప్రేక్షకులకు ఏం కావాలని ఆలోచించారంటే అక్కడే సినిమా

# జబర్దస్త్‌లో మూడు లవ్ ట్రాక్‌లు ..



షాకింగ్ విషయాన్ని బయట పెట్టిన రష్మి తెలుగు వారిని దాదాపు 12 ఏళ్లుగా కడుపుబ్బా నవ్విస్తూ అలరిస్తున్న మెగా కామెడీ షో జబర్దస్త్. ఈ షో ద్వారా ఎంతోమంది ప్రతిభావంతులు తమ సత్తా నిరూపించుకుని సినిమాలలో అవకాశాలు దక్కించుకుని హీరోలుగా, దర్శకులుగా, క్యారెక్టర్ ఆర్టిస్టులుగా , కమెడియన్లుగా వెలుగొందుతున్నారు. ఎంతోమంది స్టాండప్ కమెడియన్లు వచ్చారు , పోయారు.. కానీ జబర్దస్త్ మాత్రం ఇప్పటికీ తన ప్రత్యేకత నిలబెట్టుకుంటూనే ఉంది. ఎప్పటిలాగానే ఈ వారం కూడా జబర్దస్త్ ప్రోమోను ఈటీవీ విడుదల చేసింది. న్యూఇయర్ వేళ రెచ్చిపోయిన అనసూయ... అవి జారాయంటూ నెటిజన్ల కామెంట్స్ వైరల్ ..! ప్రోమో స్టార్టింగ్‌లోనే టీమ్ లీడర్స్‌తో కలిసి రష్మి ఎంట్రీ ఇస్తుంది. ఆ వెంటనే తాగుబోతు రమేశ్ – నూకరాజుల స్కిట్ ప్రారంభమవుతుంది. అసలు నువ్వు ఎవరయ్యా అని రమేశ్ ప్రశ్నించగా.. నేను రైటర్‌ని అని, సన్నీలియోన్‌కు నేనే డైలాగులు రాశానని చెబుతాడు. కట్ చేస్తే జబర్దస్త్ అనే ప్రోగ్రామ్ సార్.. అందులో ఒక హీరోయిన్ , ఒక హీరో అని నూకరాజు చెబుతుండగా యాంకర్ రష్మి అడ్డుపడుతుంది. ఇక్కడ చాలా లవ్ ట్రాకులు ఉన్నాయి, మిగతా లవ్ ట్రాకుల గురించి మాట్లాడుకోండి అంటుంది. ఇక్కడ ఒక్కరిది కాదు మూడు జంటల లవ్ స్టోరీ నడుస్తోందని చెప్పగా.. ఆ ముగ్గురి కథ ఏంటో చెప్పవా అంటూ తాగుబోతు రమేశ్ అడగ్గా అంతా నవ్వేస్తారు. : పుష్ప 2కు న్యూఇయర్ ఊపు .. కుమ్మిపడేసిన అల్లు అర్జున్, ఎన్ని కోట్లంటే? ఆ కాసేపటికే రాకెట్ రాఘవ తన టీమ్‌తో ఎంట్రీ ఇచ్చి.. అందరికీ నమస్కారం పెడతాడు. నా కన్నా పెద్దావిడ కదా అని రష్మి గారికి దండం పెడుతుంటే మధ్యలో దూరతావా అంటూ తన టీమ్ మెంబర్‌ని తిడతాడు. ఇంట్లో నేను ఉండగా వేరే అమ్మాయికి సైట్ కొడతావా అంటూ లేడీ గెటప్‌లో ఉన్న మోహన .. రాఘవకి తొడపాశం పెడుతుంది. ఇంత జరుగుతున్నా పేపర్ చదువుతున్న వ్యక్తి దగ్గరికి వెళ్లి రాఘవ ప్రశ్నించగా.. కాఫీ అని అడుగుతాడు. సాయంత్రం త్వరగా వస్తే మా ఆయన బైక్ వేసుకుని వెళ్తాడట అని చెబుతుంది భార్య.. బండి వేసుకుని ఎక్కడికి వెళ్తారని రాఘవ అడగ్గా వాకింగ్‌కి అని చెబుతాడు ఆ వ్యక్తి. అమ్మాయిలు ఉంటే చాలు .. పుష్ప 2పై బాలీవుడ్ బ్యూటీ షాకింగ్ కామెంట్స్ ఇంతలో ఆటో రాంప్రసాద్‌ను కొంతమంది విలేకరులు వచ్చి మీరు కథలు రాయడానికి గోవా వెళ్తారట నిజమేనా అని ప్రశ్నించగా.. కథలు రాయడానికేనా అంటూ రష్మి పంచ్‌లు విసురుతుంది. నేను ఇంటర్‌లో ఉన్నప్పుడు నా ఫ్రెండ్ సీడీలు తీసుకొచ్చి ప్లే చేసేవాడని, అవి చూడగానే నాలో కసి పెరిగిందని అంటాడు రాంప్రసాద్. దీంతో శివాజీ ఏం సీడీలని ప్రశ్నిస్తాడు. ఇంతలో దొరబాబు ఎంట్రీ ఇవ్వగానే.. ఆయన వచ్చాడంటే ఏ సీడీలో అర్థమైపోయిందని రష్మి అంటుంది. స్టార్ యాంకర్ ఉదయభానును తొక్కేసిందెవరు? ఐదేళ్ల పాటు దారుణంగా తర్వాత ఫైమా పోలీస్ గెటప్‌లో వచ్చి తప్పిపోయిన బాబు గురించి ఎంక్వైరీ చేస్తుంది. బుల్లెట్ భాస్కర్‌కి, పొట్టి నరేష్‌కి పచ్చి మిరపకాయలు తినిపించి ఎవరు అసలు పిల్లాడో తేలుస్తుంది. ఇమ్మాన్యుయేల్, పండులు వచ్చి మేం చాక్లెట్ తినగానే అన్ని మరిచిపోతామని చెబుతారు. మరి రష్మి చెప్పిన ఆ మూడు లవ్ ట్రాకులు ఎవరివి? రాంప్రసాద్ ఏం సీడీలు చూశాడు? ఫైమా తప్పిపోయిన బాబుని కనిపెట్టిందో లేదో తెలియాలంటే ఈ శుక్ర, శనివారాల్లో జబర్దస్త్ చూడాల్సిందే.

# ఆఖరి టెస్ట్.. టీమిండియాలో సంచలన మార్పులు..




పుట్టెడు కష్టాల్లో ఉన్న భారత్ ఇప్పటిదాకా ఒక లెక్క.. ఇక నుంచి ఇంకో లెక్క అన్నట్లు ఆడాల్సిన టైమ్ వచ్చేసింది. ఇక మీదట కూడా పాత ఆటే ఆడితే పుట్టి మునగక తప్పేలా లేదు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని నిలబెట్టుకోవాలంటే టీమిండియా తమ బెస్ట్ ఇవ్వక తప్పదు. మళ్లీ గాడిన పడకపోతే కంగారూలు ట్రోఫీని చేజిక్కించుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. అసలే 2-1తో ఆధిక్యంలో ఉన్న ఆసీస్.. రేపటి నుంచి మొదలయ్యే సిడ్నీ టెస్ట్‌ను డ్రా చేసుకున్నా సిరీస్‌ను సొంతం చేసుకుంటుంది. అయితే చాన్నాళ్లుగా తమకు ట్రోఫీని దూరం చేస్తున్నందుకు రోహిత్ సేన మీద ఆ జట్టు పగతో ఉంది. దీంతో ఈ మ్యాచ్‌లో గెలుపుతో పాటు పగబట్టిన కమిన్స్ సేన బెండు తీసి బుద్ధి చెప్పడం టీమిండియా ముందున్న సవాల్ అని చెప్పొచ్చు. ఈ నేపథ్యంలో ఆఖరి టెస్ట్‌లో మెన్ ఇన్ బ్లూ ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండనుందో ఇప్పుడు చూద్దాం..

### రోహిత్ సహా వాళ్లు ఔట్!

ఐదో టెస్ట్‌లో టీమిండియాలో సంచలన మార్పులు చోటుచేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. బ్యాటింగ్‌లో ఫ్లాప్ షో, టీమ్ వరుస ఫెయిల్యూర్స్ నేపథ్యంలో కెప్టెన్ రోహిత్ శర్మను ఈ మ్యాచ్‌లో ఆడించడం కష్టంగానే ఉంది. అతడికి రెస్ట్ ఇచ్చి యంగ్ బ్యాటర్ శుబ్‌మన్ గిల్‌ను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకోవాలని కోచ్ గౌతం గంభీర్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఒకవేళ గిల్ టీమ్‌లోకి వస్తే అతడు ఫస్ట్ డౌన్‌లో ఆడతాడు. ఓపెనర్లుగా సీనియర్ కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ దిగుతారు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సెకండ్ డౌన్‌లో ఆడతాడు.

### పేస్‌లో ఛేంజెస్!

రోహిత్‌తో పాటు జట్టులో మరో రెండు మార్పులు జరగడం పక్కాగా కనిపిస్తోంది. వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడుతున్న పించ్ హిట్టర్ రిషబ్ పంత్‌ను బెంచ్‌కు పరిమితం చేయాలని గంభీర్ ఆలోచిస్తున్నాడట. పంత్ ప్లేస్‌లో ధృవ్ జురెల్‌ను తీసుకోవాలని భావిస్తున్నాడట. స్పిన్ ఆల్‌రౌండర్లుగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ బరిలోకి దిగుతారు. పేస్ ఆల్‌రౌండర్‌గా తెలుగు తేజం నితీష్ రెడ్డి ఆడతాడు. గాయపడిన ఆకాశ్‌దీప్ స్థానంలో హర్షిత్ రాణా లేదా ప్రసిద్ధ్ కృష్ణలో ఒకర్ని ఆడించొచ్చు. మెయిన్ పేసర్లుగా జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ దిగుతారు. భారీగా పరుగులు ఇస్తున్నందున సిరాజ్‌ను కాదని అతడి ప్లేస్‌లో మరో స్పీడ్‌స్టర్‌ను ఆడించినా ఆశ్చర్యపోనక్కర్లేదు.

### భారత జట్టు (అంచనా):

కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ/శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్/ధృవ్ జురెల్, రవీంద్ర జడేజా, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, ప్రసిద్ధ్ కృష్ణ/హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710